

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 211 | శుక్రవారం | 17 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల : 05

# మహిళా రిజర్వేషన్లకు జనసేన కట్టుబడి ఉంది



- 2019 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టమైన హామీ ఇచ్చాం
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- మహిళల భాగస్వామ్యంతోనే దేశం సాధికారతవైపు పయనిస్తుంది
- సమర్థులైన మహిళలు దృఢమైన కుటుంబాలను తయారు చేస్తారు
- దృఢమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయి

**అమరావతి**

పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టసవరణ బిల్లులు పార్లమెంట్ ముందుకు రావడాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వాగతిం చారు. మహిళా రిజర్వేషన్లకు జనసేన కట్టు బడి ఉందన్నారు. 2019 ఎన్నికల్లోనే మహి ళా రిజర్వేషన్లపై స్పష్టమైన హామీ ఇచ్చామని గుర్తు చేశారు. ఈ సవరణతో చట్టసభల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం లభిస్తుం దన్నారు. సమర్థులైన మహిళలు దృఢమైన కుటుంబాలను తయారు -

మిగతా 3లో



## దేశ పార్లమెంటరీ చరిత్రలో ఈరోజును మరిచిపోలేం

- దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు
- మహిళలకు అవకాశం ఇస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారన్న ప్రధాని మోదీ
- మహిళల బిల్లు విషయంలో అందరూ కలిసి రావాలని పిలుపు

# రాష్ట్రంలో స్వీయ జనగణన

- వివరాలు నమోదు చేసుకున్న సీఎం చంద్రబాబు
- స్వీయ జనగణనలో వివరాలు నమోదు చేసుకున్న సీఎం చంద్రబాబు
- జనగణనలో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపు
- మే 1 తేదీ నుంచి ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన ప్రక్రియ



**అమరావతి**

రాష్ట్రంలో ఈ రోజు నుంచి ప్రారంభమైన స్వీయ జనగణన కార్యక్ర మంలో భాగంగా సీఎం చంద్రబాబు తన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకున్నారు. 'హౌస్ లిస్టింగ్- హౌస్ సెన్సెస్' కార్యక్ర మంలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియ ఈ రోజు ప్రారంభమైంది. se.census.gov.in వెబ్‌సైట్ ద్వారా చంద్రబాబు తన వివరాలను నమోదు చేశారు. ఇందులో మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను జనగణన డైరెక్టర్ జె.నివాస్ సీఎంకి వివరించారు. ఈ నెల 30వ తేదీ వరకూ ప్రజలు స్వయంగా ఆన్‌లైన్‌లో తమ ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని చంద్రబాబుకి తెలిపారు. మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ ఎన్యుమరేటర్

- మిగతా 3లో

## మహిళా సాధికారతకు చరిత్రాత్మక అడుగు వేసేందుకు సిద్ధం

- మహిళ రిజర్వేషన్ బిల్లుపై స్పందించిన ప్రధాని మోదీ
- తల్లులు, సోదరీమణులకు ఇచ్చే గౌరవమే దేశానికి మనం ఇచ్చే గౌరవం
- డీలిమిటేషన్‌పై అపోహలు వద్దని విపక్షాలపై కిరణ్ రిజిజు విమర్శలు





## లోక్‌సభ ముందుకు మూడు బిల్లులు

- వాడీవేడి చర్చ- శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఓటింగ్
- బిల్లులపై సభ్యులు ఎన్ని గంటలు కోరినా చర్చ జరపవచ్చు: లోక్‌సభ స్పీకర్
- డీలిమిటేషన్ బిల్లు ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు

# రోడ్డు ప్రమాద బాధితులకు వరం 'పీఎం రాహత్'

- రూ.1.5 లక్షల వరకు తక్షణ నగదు రహిత చికిత్స
- రోడ్డు ప్రమాద బాధితులకు 'పీఎం రాహత్' ద్వారా వైద్య సేవలు
- రూ.లక్షన్నర వరకు తక్షణ నగదు రహిత వైద్య సేవలు అందిస్తున్నామన్న మంత్రి సత్యకుమార్
- దేశంలో జరిగే రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 45 శాతం మరణాలు ఆంధ్రప్రదేశ్‌లోనే సంభవించడం ఆందోళనకర విషయం



**అమరావతి**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రమాద బాధితులకు తక్షణ వైద్యసహాయం అందించడంపై ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ప్రమాద బాధితులకు లక్షన్నర రూపాయల వరకు తక్షణ నగదు రహిత వైద్యసేవలు అందించేందుకు 'పీఎం రాహత్' పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ పథకం కింద మొదటి కేసు చిత్తూరు జిల్లాలో నమోదైందని, బాధితుడిని వెంటనే తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించామని చెప్పారు. పీఎం రాహత్ కార్యక్రమంపై విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన

- మిగతా 3లో



## సైనిక ఘర్షణ సమస్యలను పరిష్కరించలేదు

- భారత వాణిజ్యం, పెట్టుబడులకు కొత్త శక్తి
- అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు జరగాలి : మోదీ
- పశ్చిమాసియా అయినా శాంతి, సుస్థిరతలకే తమ మద్దతు ఉంటుంది



## మా తొలి మిస్సైల్ దాడికే మీ నౌకలు మునిగిపోతాయ్..

- అమెరికాకు ఇరాన్ వార్నింగ్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హర్మూజ్‌కు రక్షక భటుడిగా మారాలనుకుంటున్నారు
- ఇది నిజంగా మీరు చేయాల్సిన పనేనా..?
- అమెరికా వంటి శక్తిమంతమైన సైన్యం చేయాల్సిన పనేనా..?

## స్వదేశీ యాంటీషిప్ మిస్సైల్‌ను పరీక్షించిన పాక్ నేవీ



## శాంతి చర్చలు విఫలమైతే మళ్లీ యుద్ధం తప్పదు

- ఇరాన్‌కు అమెరికా హెచ్చరిక
- "అమెరికా నిఘా సంస్థలు ఇరాన్ ప్రతి కదలికనూ గమనిస్తున్నాయి
- ముఖ్యంగా ఇరాన్ సైనిక చర్యలపై నిఘా ఉంది
- ప్రస్తుతం కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ అమెరికా దళాలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయి

## ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు మరో గుడ్‌న్యూస్



- ఎస్ఆర్‌బీఎస్ నిధులు విడుదల
- స్టాఫ్ రిటైర్మెంట్ బెట్ ఫిట్ స్కీం నిధులు వాపస్ చేసేందుకు నిధులు విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం
- 8,450 మంది ఆర్టీసీ ఉద్యోగులకు రూ. 75 కోట్లు విడుదల

**అమరావతి**

ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం మరో తీపికబురు చెప్పింది. స్టాఫ్ రిటైర్మెంట్ బెట్ ఫిట్ స్కీం నిధులు వాపస్ చేసేందుకు నిధులు విడుదల చేసింది. [illegible] లోని ఎస్ఆర్‌బీఎస్ సభ్యులై పొదుపు చేసిన ఆర్టీసీ ఉద్యోగుల డబ్బు వాపస్ చేయనుంది. 2030 మే నెల వరకు రిటైర్డ్ అయ్యే ఉద్యోగులుకు చెల్లింపులు చేయాలని నిర్ణయించింది. దీంతో 8450 మంది ఆర్టీసీ ఉద్యోగులకు రూ. 75 కోట్లును ప్రభుత్వం విడుదల చేసింది. రిటైర్మెంట్ తర్వాత పింఛన్

- మిగతా 3లో



## బిల్లుతో లాభం తప్ప నష్టం జరగదు

- బిల్లుతో దక్షిణాదిలో పార్లమెంట్ స్థానాలు 129 నుంచి 195కు పెరుగుతాయి.
- బిల్లుపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి
- విపక్షాల ఆరోపణలకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కౌంటర్

# ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు మరో గుడ్‌న్యూస్

-మొదటిపేజీ తరువాయి

కోసం గా=దీా ను ఏర్పాటు చేసుకున్న ఆర్టీసీ ఉద్యోగులు నెల నెలా కొంత మొత్తాన్ని పొదుపు చేసుకునేవారు.

ప్రభుత్వంలో విలీనం అనంతరం గా=దీాను వైఎస్సార్సీపీ ప్రభుత్వం రద్దు చేసింది. తాము పొదుపు చేసిన మొత్తం తిరిగి ఇవ్వాలని ఉద్యోగుల కోరిక మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. నిధులు విడుదల చర్యలు తీసుకోవడంపై ఆర్టీసీ కార్మికపరిషత్ నేతలు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు, రవాణామంత్రి రాంప్రసాదరెడ్డి, ఆర్టీసీ చైర్మన్, వీణ కు కార్మిక పరిషత్ శేషగిరిరావు, వై శ్రీనివాస్ తదితరులు ధన్యవాదాలు తెలిపారు.




### ఏపీఎస్ఆర్టీసీలో 7,673 పోస్టులు

మరోవైపు ఏపీఎస్ ఆర్టీసీలో ఖాళీగా ఉన్న డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్స్ తదితర పోస్టులకు ప్రాధాన్యతతో భర్తీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. వివిధ విభాగాల్లో 7,673 పోస్టుల భర్తీకి ప్రభుత్వ అనుమతి కోరాలని సూచించిన మంత్రి, అనుమతి రాగానే ప్రాధాన్యత క్రమంలో పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించారు. 2020లో ఆర్టీసీలో 51,488 మంది ఉద్యోగులు ఉండగా ప్రస్తుతం 44,131 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. రానున్న 3 ఏళ్లలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు రిటైర్ కానున్నందున ఉద్యోగుల భర్తీపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా ఉద్యోగుల ప్రమోషన్లు, బకాయిల చెల్లింపులు, నియామకాలు, వైద్య కారణాలతో రిటైర్ అయిన ఉద్యోగుల సమస్యలు, కారుణ్య నియామకాలు, సీనియారిటీ జాబితాలు, కోర్టు కేసుల స్థితిగతులపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. వైద్య కారణాలతో రిటైర్ అయిన ఉద్యోగుల గురించి చర్చించారు. 2020 జనవరి నుంచి వైద్య కారణాలతో 682 మంది ఉద్యోగులు రిటైర్ అయినట్లు అధికారులు తెలిపారు. వీరిలో 36 మందికి ప్రత్యామ్నాయ ఉద్యోగం, మిగిలిన 646 మంది ఉద్యోగులకు ఆర్థిక పరిహారం చెల్లించాల్సి ఉందని వివరించారు.

### ఒక్కో ఉద్యోగికి రూ.15 లక్షలు

ఇలా ఒక్కో ఉద్యోగికి రూ.15 లక్షల చొప్పున మొత్తం ఆర్థిక భారం 96.90 కోట్ల రూపాయులు చెల్లించాల్సి ఉందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ అధికారులకు వివరించారు. అలాగే సీనియారిటీ జాబితాల ఆధారంగా డీపీసీలు నిర్వహించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. కోర్టు కేసుల స్థితిగతులపై అధికారుల నుంచి నివేదిక తీసుకున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి త్వరిత చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

మెడికల్ అన్‌ఫిట్ అయిన ఉద్యోగులకు ఉద్యోగాలు: ప్రభుత్వంలో విలీనం తర్వాత మెడికల్ అన్?ఫిట్ అయిన ఆర్టీసీ ఉద్యోగులందరికీ ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కొద్దిరోజుల క్రితమే కీలక అదేశాలు జారీ చేసింది. 2020 జనవరి 1 తర్వాత మెడికల్ అన్?ఫిట్ అయిన ఉద్యోగులకు ఆర్టీసీలో లేదా ప్రభుత్వ విభాగాల్లో ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించింది. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కాక మునుపు మెడికల్ అన్?ఫిట్ అయిన డ్రైవర్లకు మాత్రమే ప్రత్యామ్నాయ ఉద్యోగాలిచ్చే విధానం అమల్లో ఉండేది. ఇకపై ఆర్టీసీలో డ్రైవర్లు, కండక్టర్లు, సహా మిగిలిన ఉద్యోగులందరికీ ప్రత్నామ్నాయ ఉద్యోగాలివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# తండ్రి చాటు నుంచి.. తండ్రిని దాటేసే స్థాయికి నారా లోకేష్

ఒక్కో మెట్టు ఎక్కుతూ.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాకా...

**విజయవాడ :** చంద్రబాబు కుమారుడు నారా లోకేష్‌కి వారసత్వమే మొదటి సవాల్ అంటే ఆశ్చర్యం కలగొచ్చు. కానీ చంద్రబాబు కుమారుడు టీడీపీ భవిష్యత్ నేతగా ఎదగాలంటే లోకేష్ ప్రతీ అడుగులో విమర్శలు, పోలికల పరీక్షలు నెగ్గాల్సొచ్చింది. రాజకీయ ఆసక్తి ఉన్న యువకుడిగా ఆయన అర్హతలు వాటిముందు తూగలేక పోయాయి. కార్యకర్తల సంక్షేమం మొదటి భాద్యతగా పార్టీలో అడుగుపెట్టి ఒక్కో మెట్టు ఎక్కుతూ ఇప్పుడు పార్టీకి భవిష్యత్ నేతగా ఎదగటం ఆషామాషీ కాదు. 2013లో రాజకీయాల్లోకి అడుగుపెట్టినప్పు డు ఆయనపై 'వారసుడు' అనే ముద్ర బలంగా పడింది. ప్రతిపక్షాల నుంచి ఎదురైన వ్యక్తిగత విమర్శలు, సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఆయన్ని మానసికంగా దెబ్బతీయాలని చూశాయి. ముఖ్యంగా ఆయన ప్రసంగ శైలి, తెలుగు ఉచ్ఛారణ మొదలు ను లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు చేసిన విమర్శలు అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. కానీ, ఒకరకంగా ఆ విమర్శలే ఆయనను రాటుదేల్చాయి. లోకేష్ తన లోపాలను సరిదిద్దుకుంటూ, మౌనంగా తన పని తాను చేసుకుంటూ పోయారు. చంద్రబాబు నాయుడు పాలనపై దృష్టి పెట్టిన సమయంలో, పార్టీ క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని సమన్వయం చేసే బాధ్యతను లోకేష్ భుజాన వేసుకున్నారు. 'కార్యకర్తల సంక్షేమ నిధి' ద్వారా వేలాది మంది కార్యకర్తలకు అండగా నిలిచారు. ఇది ఆయనకు పార్టీ కేడర్‌లో బలమైన గుర్తింపును తెచ్చిపెట్టింది. నాయకత్వం అంటే కేవలం ఆదేశాలు ఇవ్వడం కాదు, క్లిష్ట సమయాల్లో కార్యకర్త వెనుక నిలబడటమేనని ఆయన నిరూపించారు. 2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి ఓడిపోవడం లోకేష్ రాజకీయ జీవితంలో ఒక పెద్ద కుదుపు. కానీ, ఆ ఓటమి ఆయన్ని నిరుత్సాహపరచలేదు. ఆవిర్భావం నుంచీ పార్టీ ఒక్కసారి కూడా గెలుచుకోని స్థానాన్ని ఎంచుకోవడమే పెద్ద సవాలు. అన్నీ వడ్డించిన విస్తరిలో భుజించడం ఆయనకు తేలికే.. కానీ తన ప్రయత్నమే కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలవాలనే యత్నమే ఆయన పట్టుదలకు నిర్దర్శనం. అందుకే గెలిచిన ప్రత్యర్థి కంటే ఎక్కువగా నియోజకవర్గంలో గడిపారు. ఓడినా అక్కడే ఉండి ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడం ఆయన పట్టుదలకు నిదర్శనం. ఈ పట్టుదలే 2024లో అదే మంగళగిరి నుంచి రికార్డు మెజారిటీతో విజయం సాధించారు. నందమూరి, నారా వారసుడిగా లోకేష్ కు గుర్తింపు ఉన్నా.. యువ గళం పాదయాత్ర ఆయన్ను నాయకుడిగా మార్చింది. 4,000 కిలోమీటర్లకుపైగా సాగిన ఈ సుదీర్ఘ యాత్రలో అన్ని వర్గాల వారితో మమేకమయ్యారు, కార్యకర్తల మనోభావాలు తెలుసుకున్నారు. మండుటెండల్లో సైతం సాగిన ఈ యాత్రలో ఆయన తన మాట తీరును, బాడీ లాంగ్వేజ్‌ను పూర్తిగా మెరుగు పరచుకున్నారు. సమస్యలను అర్థం చేసుకోవడంలో లోకేష్ చూపిన చొరవ, ప్రత్యర్థుల విమర్శలకు ఆయన ఇచ్చిన కౌంటర్లు పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ పాదయాత్ర ద్వారా లోకేష్ తనను తాను ఒక మాస్ లీడర్‌గా ఆవిష్కరించు కున్నారు. చంద్రబాబు నాయుడు అనుభవం ఒక ఎత్తయితే, లోకేష్ ఆధునికత మరో ఎత్తు. లోకేష్ తనకంటూ ఒక ప్రత్యేకమైన టీమ్‌ను నిర్మించుకున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, నిమ్మకాయల విజయ్ లాంటి కొత్తతరం నాయకులను ప్రోత్సహిస్తూ పార్టీలో యువ రక్తాన్ని ఎక్కిస్తున్నారు. ఐటీ నిపుణులు, యువ మేధావులు, రాజకీయ విశ్లేషకులతో కూడిన ఈ బృందం పార్టీ ప్రచార శైలిని



మార్చేసింది. డిజిటల్ మీడియాను ఉపయోగించుకోవడంలో, డేటా విశ్లేషణ ద్వారా నియోజకవర్గాల పరిస్థితులను అంచనా వేయడంలో టెక్నాలజీని అందిపుచ్చుకున్నారు లోకేష్. జెన్ - జెడ్ తరానికి తగినట్టు సోషల్ మీడియా వ్యూహాలు రచించే టీం ను ఏర్పాటు చేసుకున్నారు. ఎన్టీయార్, చంద్రబాబు తరం నాయకుల వారసులను చేరదీస్తూ భవిష్యత్ నాయకులతో పార్టీని సిద్ధం చేస్తున్నారు. గతంలో ఐటీ, పంచాయతీరాజ్ మంత్రిగా పనిచేసిన కాలంలోనే లోకేష్ తన పాలనలోనూ సమర్థత చాటుకున్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ వీధి దీపాలు, సీసీ రోడ్ల నిర్మాణాలతో రికార్డు స్థాయి పనులుచేసారు. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ఆయన దృష్టి సారించారు. రోజువారీ ప్రభుత్వ సేవల్లో సరళత తీసుకురా వడం ద్వారా పనిచేసే ప్రభుత్వం అని నమ్మకం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. వాట్సాప్ సేవలు తీసుకురావడంలో జాతీయ స్థాయిలో ఏపీ ఆదర్శంగా నిలిచింది. దాంతోపాటు పెట్టుబడులు భారీగా ఆకర్శించాలనే తపన చూపుతున్నారు.

మఱ్ఱిచెట్టు నీడలో మరో చెట్టు ఎదగడం కష్టం. లోకేష్ తాత ఎన్టీఆర్ లాంటి ఆకర్షణ, చంద్రబాబు క్రమశిక్షణ, చాతుర్యం ముందు దిగదుడుపే. కానీ వారిని అందుకోవాలన్న ఆత్రంకన్నా తనదైన శైలిని ఏర్పరచుకోవాలనే పట్టుదల లోకేష్ లో కనిపిస్తుంది. చంద్రబాబు నాయుడు తర్వాత టీడీపీ భవిష్యత్తు ఏమిటన్న ప్రశ్నకు లోకేష్ తన పనితీరే సమాధానం అంటున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టడం కేవలం పదవి దక్కించుకోవడం కాదు లక్షలాది కార్యకర్తల ఆకాంక్షలను మోసే బాధ్యత.

# టీడీపీలో మూడోతరం

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీ లో నారా లోకేష్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ గా పట్టాభిషేకం చేయడం కేవలం ఒక పదవి మార్పు మాత్రమే కాదు, అది పార్టీ చరిత్రలో మరో తరానికి పార్టీ బాధ్యతలు అప్పగించే ఘట్టంగా కనిపిస్తోంది. 44 ఏళ్ల పార్టీ చరిత్రలో తొలిసారిగా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని సృష్టించి లోకేష్‌కు అప్పగించడం ద్వారా, చంద్రబాబు నాయుడు తన వారసుడికి పార్టీ పగ్గాలను అధికారికంగా బదిలీ చేసే దిశగా బలమైన అడుగు వేశారు. 75 ఏళ్ల వయసులో ఉన్న చంద్రబాబు, పాలనపై దృష్టి సారిస్తూనే పార్టీ సంస్థాగత బాధ్యతలను లోకేష్‌కు అప్పగించడం ఒక వ్యూహాత్మక ప్రయత్నంఈ సంస్థాగత మార్పుల్లో లోకేష్ ముద్ర స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా యువతకు, అట్టడుగు స్థాయి నేతలకు పెద్దపీట వేస్తూ రూపొందించిన కొత్త కమిటీలు పార్టీలో నూతనోత్సాహాన్ని నింపుతున్నాయి. కేవలం వారసత్వ రాజకీయాలకే పరిమితం కాకుండా, యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల్లో సంపాదించుకున్న గుర్తింపు, ప్రస్తుతం ఐటీ మంత్రిగా చేస్తున్న అభివృద్ధి పనులు లోకేష్‌ను పార్టీలో తిరుగులేని నాయకుడిగా నిలబెట్టాయి. క్షేత్రస్థాయి కార్యకర్తలే నాయకులు అనే నినాదాన్ని నిజం చేస్తూ సామాన్య నేతలను కూడా పొలిట్‌బ్యూరోలోకి తీసుకోవడం లోకేష్ శైలికి నిదర్శనం. లోకేష్‌కు అత్యంత సన్నిహితులైన రాజేష్ కిలారు వంటి వారికి జాతీయ ప్రధాన కార్యదర్శులుగా కీలక బాధ్యతలు అప్పగించారు. లోకేష్ టీమ్ ఇప్పుడు పార్టీ యంత్రాంగాన్ని పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు కనిపిస్తోంది. పాత తరం అనుభవాన్ని గౌరవిస్తూనే, తనకంటూ ఒక బలమైన కోర్ టీమ్ ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవడానికి లోకేష్ సిద్ధమవుతున్నారు. ఇది పార్టీలో అంతర్గతంగా ఎటువంటి విబేధాలు రాకుండా సాఫీగా



సాగుతున్న నాయకత్వ మార్పు. సామాజిక సమీకరణాల పరంగా కూడా ఈ మార్పులు అత్యంత వ్యూహాత్మకంగా ఉన్నాయి. 185 మందితో కూడిన రాష్ట్ర కమిటీలో 122 మంది వెనుకబడిన వర్గాలకు చెందిన వారికే ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా, టీడీపీ తన పాత సామాజిక పునాదులను మరింత పటిష్టం చేసుకుంటోంది. 40 శాతం బీసీలకు చోటు కల్పించడం ద్వారా బీసీల పార్టీ అనే ముద్రను తిరిగి చాటుకుంది. అలాగే మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా 50 మంది మహిళలకు కమిటీలో స్థానం కల్పించడం పార్టీ ఆధునిక దృక్పథాన్ని సూచిస్తోంది. ఈ మార్పులు 2029 ఎన్నికలే లక్ష్యంగా సాగుతున్నట్లు స్పష్టమవుతోంది. చంద్రబాబు మార్గదర్శకత్వంలో లోకేష్ ఇప్పుడు పార్టీకి ముఖ్య సేనాపతి గా మారారు. కేడర్ సంక్షేమం, డిజిటల్ నెట్‌వర్కింగ్, క్షేత్రస్థాయి బలోపేతంపై లోకేష్ చూపిస్తున్న ఆసక్తి టీడీపీని రాబోయే దశాబ్ద కాలం పాటు నడిపించేలా చేస్తోంది. ఈ పుత్రోదయం పార్టీకి కొత్త వెలుగునిస్తుందా లేదా అన్నది లోకేష్ భవిష్యత్తు వ్యూహాలపై ఆధారపడి ఉంటుంది.

## రాష్ట్రంలో స్వీయ జనగణన

-మొదటిపేజీ తరువాయి

అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన ప్రక్రియను చేపడతారని తెలియచేశారు. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలో పౌరులందరికీ సమానంగా సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. దీని కోసం కుటుంబాన్ని యూనిట్?గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికలని రూపొందించటం అవసరమని ఈ లక్ష్య సాధనలో జనగణన కార్యక్రమం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. 2 దశల్లో జనాభా లెక్కల కార్యక్రమం: రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా రాష్ట్రంలో జనగణన కార్యక్రమం జరుగుతోందని ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాకుండా అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. జనాభా లెక్కల కార్యక్రమం 2 దశల్లో జరుగనుందని మొదటి దశలో ఈ రోజు నుంచే ఇళ్ల గణన ప్రారంభమైందని వచ్చే ఏడాది నుంచి ప్రారంభమయ్యే 2వ దశలో జనాభా లెక్కల సేకరణ ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభమైన ఇళ్ల గణన కార్యక్రమంలో ప్రజలు స్వయంగా ఆన్?లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సరైన వివరాలను నమోదు చేయటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని ప్రజలను కోరారు. మొత్తం ఈ జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు వరం 'పీఎం రాహత్'

-మొదటిపేజీ తరువాయి

సమావేశంలో మంత్రి సత్యకుమార్ మాట్లాడారు. దేశంలో జరిగే రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 45 శాతం మరణాలు ఆంధ్రప్రదేశ్‌లోనే సంభవించడం ఆందోళనకర విషయమని చెప్పారు. రోడ్డు ప్రమాదాల్లో కుటుంబానికి ఆధారమైన వ్యక్తి ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం ఆర్థికంగా దెబ్బతినడమే కాకుండా, పిల్లల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

### మూడు నెలల్లో 96 శాతానికి

ప్రమాదం జరిగిన మొదటి గంటలో వైద్య సేవలు అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మంత్రి సత్యకుమార్ చెప్పారు. ఈ విధానం అమలులో మొదటి ఏడాది 56 శాతం విజయశాతం ఉండగా, ప్రస్తుత ఏడాది మొదటి మూడు నెలల్లో అది 96 శాతానికి పెరిగిందని వెల్లడించారు. రాష్ట్రంలో అత్యాధునిక వైద్య సదుపాయాల కోసం 14 క్రిటికల్ కేర్ బ్లాకులను నిర్మించామని, వీటిని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మరో 10 క్రిటికల్ కేర్ బ్లాకులకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రమాద రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం, ప్రతి ఒక్కరి ప్రాణాన్ని కాపాడడం మనందరి సామూహిక బాధ్యతని మంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు.

### 100 కిలోవాట్స్ సోలార్ పవర్ ప్లాంట్

విజయవాడ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో 100 కిలోవాట్స్ సామర్థ్యంతో ఏర్పాటుచేసిన సోలార్ పవర్ ప్లాంటును రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. 45 లక్షల రూపాయలతో నిర్మించిన ఈ ప్లాంటు ద్వారా రోజుకు 500 యూనిట్ల వరకు విశ్వవిద్యాలయం విద్యుత్ అవసరాలను తీర్చనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరుత్పాదక విద్యుత్?ను ప్రోత్సహిస్తున్నాయని మంత్రి సత్యకుమార్ చెప్పారు. 2022 నాటికి 20 గిగా వాట్స్ పునరుత్పాదక విద్యుత్ తయారుచేయాలనేది లక్ష్యంగా పెట్టుకుంటే, మోదీ ప్రభుత్వం సంస్కరణల ఫలితంగా 2018 నాటికే 30 గిగావాట్ల పునరుత్పాక విద్యుత్ ఉత్పత్తి చేశారని గుర్తు చేశారు. వినియోగదారుడిని, ఉత్పత్తిదారుడిని చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పీఎం సూర్యఘర్ పథకాన్ని అమలు చేస్తుందని గుర్తు చేశారు. ప్రస్తుతం 32 లక్షల మంది పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు.

## మహిళా రిజర్వేషన్లకు జనసేన కట్టుబడి ఉంది

-మొదటిపేజీ తరువాయి

చేస్తారని, దృఢమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయని పవన్ వ్యాఖ్యానించారు. మహిళల భాగస్వామ్యంతోనే దేశం సాధికారతవైపు పయనిస్తుందన్నారు. ఇలాంటి శుభ సందర్భంలో మహిళల ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించిన తొలి భారతీయురాలిగా ఆర్. వైశాలి చరిత్ర సృష్టించారని పవన్ అన్నారు. ఫిడే మహిళల టోర్నమెంట్‌లో విజేతగా నిలవడంపై అభినందనలు తెలిపారు.




## మతమార్పిడులకు వ్యతిరేకంగా రఘురాముడి గళం

**ఏలూరు :** ఏపీ రాజకీయాల్లో రఘురామకృష్ణం రాజు ప్రత్యేకంగా నిలుస్తున్నారు. గత ఏడేళ్ల పాటు ఆయన పేరు పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తూ వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా పార్లమెంట్ సభ్యుడయ్యారు. కొద్ది రోజులకే ఆ పార్టీని విభేదించారు. మొన్నటి ఎన్నికలకు ముందు టిడిపిలో చివరి నిమిషంలో చేరి ఉండి శాసనసభ టికెట్ దక్కించుకున్నారు. ఎమ్మెల్యే గా గెలిచి డిప్యూటీ స్పీకర్ అయ్యారు. అయితే మతమార్పిడిల నిరోధం అనే అంశాన్ని తన రాజకీయ అజెండాగా మార్చుకున్నట్టు కనిపిస్తున్నారు. గతంలో ఎంపీగా ఉన్న సమయం నుంచి ఈ విషయంపై గళం ఎత్తారు ఆయన. ఇప్పుడు రాజ్యాంగబద్ధ పదవిలో ఉంటూ క్షేత్రస్థాయిలో హిందూ ధర్మ రక్షణ, మతమార్పిడుల అడ్డుకట్ట దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన వివాదాస్పదం అవుతున్నారు. తన సొంత నియోజకవర్గంలో శ్రీరామనవమినాడు జరిగిన పరిణామాలు గురించి తెలిసిందే. శ్రీరాముడి విగ్రహానికి పూలమాలలు వేసేందుకు వెళ్తున్న ఆయనపై దాడి జరిగింది. అయితే దీనిని హిందుత్వవాదులు ముక్తకంఠంతో ఖండించారు. రాజకీయ పార్టీలు సైతం స్పందించాయి. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఈ రామాలయ వివాదాన్ని సీరియస్ గా తీసుకున్న రఘురామకృష్ణంరాజు తన అజెండాను అమలు చేయడం ప్రారంభించారు. రాష్ట్రంలో వ్యవస్థీకృతంగా జరుగుతున్న మతమార్పిడులను రఘురామకృష్ణంరాజు మాఫియాగా అభివర్ణించారు. తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే పోరాటం చేయడం ప్రారంభించారు. రాష్ట్రంలో మతమార్పిడులు అనేవి గత కొన్నేళ్లుగా జరుగుతూ వచ్చాయి. పేదరికంతోపాటు అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని సాగుతున్న మార్పిడులపై రఘురామకృష్ణంరాజు గట్టిగానే దృష్టిపెట్టారు. గట్టి హెచ్చరికలు జారీచేశారు. అయితే రఘురామకృష్ణం రాజు రాజకీయ చర్యలను వ్యతిరేకించేవారు ఇప్పుడు ఈ మతమార్పిడిలపై ఆయన చేస్తున్న పోరాటంపై ఏం చేయాలో వారికి పాలు పోవడం లేదు. ఎందుకంటే భారతీయ జనతా పార్టీ విధానం కూడా అదే. పైగా కూటమి పార్టీలో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారు రఘురామకృష్ణంరాజు. అయితే ఇప్పుడు ఈ మతమార్పిడులకు వ్యతిరేకంగా ఆయన తీసుకున్న గళం ఏపీలో విస్తరిస్తోంది. ప్రజల్లో ఆలోచన తెచ్చిపెడుతోంది. ఇప్పటివరకు రఘురామకృష్ణం రాజు అంటే రాజకీయ కోణంలో ఆలోచించిన వారే ఉండేవారు. అయితే రఘురామకృష్ణం రాజు పై కొంతమంది పాస్టర్లు బాహటంగానే వ్యాఖ్యానించడం ఆయనకు హిందూ సమాజంలో మద్దతు పెరిగేందుకు దోహద పడిందిమతమార్పిడుల విషయంలో మరింత దూకుడుగా ముందుకు వెళ్లాలని రఘురామకృష్ణంరాజు నిర్ణయం తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాల తరహాలో ఏపీలో కూడా మతమార్పిడిల నిరోధక చట్టం తీసుకురావాలని డిమాండ్ ను రఘురామకృష్ణం రాజు బలంగా వినిపించడం ప్రారంభించారు. బలవంతంగా మతమార్పిడులను చేయడం, అందుకు ప్రలోభాలకు గురిచేయడం వంటి వాటిపై కఠినమైన చట్టాలను ప్రయోగించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇప్పటికే కూటమిలో కీలకంగా ఉన్నారు రఘురామకృష్ణంరాజు. పైగా రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారు. ఆపై కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ విధానం కూడా అదే. మరోవైపు రాష్ట్రంలో హిందూ ఓటు బ్యాంకు ను ఏకీకృతం చేయడంలో రఘురామకృష్ణంరాజు కీలక పాత్ర పోషిస్తున్నట్లు అర్థమవుతోంది. ఇది కూటమికి కలిసి వచ్చే అంశం గాను స్పష్టమవుతుంది. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై హిందూ వ్యతిరేక ముద్ర ఉంది.

# భక్తిశ్రద్ధలతో సాయినాధునికి విశేష పూజలు

**- ప్రత్యేక అలంకారంలో సాయినాధుడు**

**- ఆలయ అభివృద్ధికి సహకరించండి**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 16

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్ట మొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురు వారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహిం చారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు ము రళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికిమొక్కులు చెల్లించు కోవడం జరుగుతోందని తెలియజేశారు.

### ఆలయ అభివృద్ధికి సహకరించండి

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సాగునీటి కోసమా? లేక చెన్నైకి తరలించడానికా?

**- జగన్ మోహన్ రెడ్డి పై మండిపడ్డ ఎమ్మెల్సీ**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 16

రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు.ఈ ప్రాజెక్టు రాయలసీమ రైతుల సాగునీటి అవసరాల కోసం కాదని, చెన్నైకి తాగునీటిని తరలించేందుకేనని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 2023,ఆగస్టు 11న ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ అనేది చెన్నై నీటి సరఫరా (చెన్నై వాటర్ సప్లై ) మరియు రాయలసీమ తాగునీటి అవసరాల కోసం అని స్పష్టంగా ఉందని భూమిరెడ్డి వెల్లడించారు. వైయస్సార్సీపి బయట మాత్రం ఇది రాయలసీమ రైతుల సాగునీటి ప్రాజెక్టు అని, ఇది లేకపోతే సీమ అడవి అవుతుందని డబ్బాలు కొట్టుకుంటున్నారని విమర్శించారు. శ్రీశైలం డ్యామ్‌లో నీటి మట్టం 884 అడుగుల కంటే తక్కువగా ఉన్నప్పుడు (ముఖ్యంగా ఏప్రిల్,మే నెలల్లో) నీటిని తోడటం అసాధ్యమని, ఇలాంటి సమయంలో చెన్నైకి నీరు ఇస్తామనడం హాస్యాస్పదమని ఆయన అన్నారు.రాయలసీమ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వైయస్సార్సీపి అబద్ధాలతో పబ్బం గడుపుతోందని,ఇప్పటికైనా వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా తెలుగుగంగ ద్వారా చెన్నైకి 15 టీఎంసీల నీటిని ఇస్తున్నామని, ఇప్పుడు కొత్తగా ఈ లిఫ్ట్ స్కీమ్ పేరుతో ప్రజలను మోసం చేయవద్దని ఆయన హితవు పలికారు.

# స్వీయ గణన ద్వారా జనగణన ప్రక్రియలో ప్రజలు భాగస్వాములు కావాలి


**- పులివెందుల మున్సిపల్ కమిషనర్ ముని కుమార్**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 16

డిజిటల్ మాధ్యమాల ద్వారా డేటా సేకరణ అందించి ప్రజలు తమ ఇంటి వివరాలను స్వయంగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవడం ద్వారా జన గణన ప్రక్రియలో భాగస్వాములు కావాలని పులివెందుల మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ పిలుపునిచ్చారు. పులివెందుల మున్సిపల్ కమిషనర్ మునికుమార్ పత్రికలకు అందించినటువంటి సమాచారం మేరకు జన గణన 2027 ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు మొదటిసారిగా పోర్టల్ ద్వారా స్వీయ గణన చేసుకుని వెసులుబాటును ప్రభుత్వం కల్పించినదని వాటిని సద్వినియోగ పరుస్తూ పురపాలక పరిధిలో శాసనమండలి సభ్యుడు రాంగోపాల్ రెడ్డి స్వీయ గణన చేయడం మంచి పరిణామం అని తెలియజేస్తూ ప్రజలు పోర్టల్ లో తమ మొబైల్ తో లాగిన్ అయ్యి ఇంటిని జియో ట్యాగ్ చేసి వివరాలు నమోదు చేయాలన్నారు. మే ఒకటి నుండి 30వ తేదీ వరకు జరగబోవు జన గణన 2027 మొదటి విడతలో హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ పై ఫీల్డ్ ట్రైనర్లకు యాప్ ఉపయోగించే విధానము మరియు వివిధ పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలి ప్రజల సందేహాలకు ఎలా సమాధానం చెప్పాలి ఫీల్డ్ లో ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించాలని అంశాలపై ఇప్పటికే శిక్షణ అందించడం జరిగిందన్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్ పనులను పరిశీలించిన ఎస్ఈ



వేములలికదిలించే వార్త ఏప్రిల్ 16 వేముల మండల పరిధిలోని వేల్పుల,కేకే కొట్టాల గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న రెండు మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ పనులను కడప విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సోమా శ్రీనివాసులు గురువారం పరిశీలించారు. ఏడీఈ నాగేంద్ర ప్రసాద్‌తో కలిసి ప్లాంట్‌ను సందర్శించిన ఎస్ఈ శ్రీనివాసులు నిర్మాణ పనుల పురోగతిని కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీనివాసులు మాట్లాడుతూ పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు.సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా విద్యుత్ కొరతను తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు.భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ప్రాజెక్టులు అత్యంత అవసరమని అన్నారు.నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్లాంట్‌ను త్వరలోనే విద్యుత్ ఉత్పత్తికి సిద్ధం చేయాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, అసిస్టెంట్ లైన్ మెన్ మజార్ భాష, కంపెనీ ప్రతినిధులు రమణ, కాంట్రాక్టర్లు శ్రీనివాసుల రెడ్డి,శివరామ్ పాల్గొన్నారు.

# అరటి తోటలో అగ్ని ప్రమాదం





పులివెందుల రూరల్ కదిలించే వార్త ఏప్రిల్ 16

పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లె గ్రామ పొలాలలో అరటి తోటలు అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు గమనించి ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా, ఫైర్ సిబ్బంది హుటాహుటిగా అరటి తోట వద్దకు చేరుకొని మంటలు అదుపు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపి .సాయి లీల వైఫ్ ఆఫ్ చంద్రశేఖర్ రెండున్నర ఎకరా అరటి పొలంలోని డ్రిప్పు కొంతమేర కాలినది నష్టం 30,000 ఉంటుందని తెలిపారు. వివరాల్లోకి వెళితేఆర్ గంగరాజు ѕ/శీ పెద్ద గంగయ్య ఒకటిన్నర ఎకరా పొలంలోని డ్రిప్పు అరటి తోట డ్రమ్ము పోటుకట్టలు కాలి సుమారుగా లక్ష రూపాయలు మేరా నష్టం వాటిల్లినది సుమారుగా ఇద్దరి పొలాలలో కలిపి 2,70,000 వరకు రక్షించడమైనది. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పి సునీల్ కుమార్ ఫైర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి లీడింగ్ ఫైర్ మాన్ డి శివకుమార్ డ్రైవర్ ఆపరేటర్ కె మురళి పి సుదర్శన్ రెడ్డి ఫైర్ మాన్ వి హేమంత్ రెడ్డి హోంగార్డ్ కె.వి.రమణాచారి హోంగార్డ్ బి పూర్ణచంద్రనాయక్ హోంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రామాలు ఆపి ఆగిన అభివృద్ధి పనులను పూర్తి చేయండి

**- నాలుగు బస్తాల సిమెంటుతో అభివృద్ధి పనులు అంటే అభాసుపాలవుతారు**

**- టిడిపి నేతల తీరుపై వైకాపా నాయకుల మండిపాటు**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 16

టీడీపీ నాయకులు వీధి నాటకాలు ఆపి ఆగిన అభివృద్ధి పనులను చిత్తశుద్ధి తో పూర్తిచేయాలని నాలుగు బస్తాల సిమెంటుతో అభివృద్ధి పనులు అంటే ప్రజలలో అవాస పాలవుతారని టిడిపి నేతల తీరుపై పులివెందుల వైకాపా నాయకులు మండిపడ్డారు. పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయము నందు ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో వైకాపా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎక్కడి పనులు అక్కడ పూర్తిగా నిలిచిపోయాయని, అభివృద్ధి అంతా నిర్వీర్యం అయ్యేలా ఒక్క పైసా నిధులు పులివెందుల కు తెచ్చిన దాఖలాలు లేవని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటంతో కొంతమంది టీడీపీ నాయకులు పట్టణం లో నాలుగు సిమెంట్ బస్తాలతో ఏదో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నట్లు ప్రజలను మభ్యపెట్టడానికి పగటి వేషాలు మానుకోవాలని, ఒకవైపు వైసీపీ ప్రభుత్వం అధికారంలో లేకున్నా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సహకారంతో గౌరవ ఎంపీ అవినాష్ రెడ్డి కోట్ల రూపాయల ఎంపీ నిధులతో పట్టణం లో సిసి రోడ్లు నిర్మించడం, స్వంత నిధులతో పులివెందుల మున్సిపాలిటీలో వీధిదీపాలు ఏర్పాటు చేయడం, మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంటే, మరోవైపు ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజలను మభ్యపెట్టడానికి నాలుగు సిమెంట్ బస్తాలతో మరమ్మత్తులు చేస్తూ టీడీపీ నేతలు వీధినాటకలు వేయడం హాస్యాస్పదంగా ఉన్నదని, ఇకనైనా డ్రామాలు ఆపి ఆగిన అభివృద్ధి పనులను పూర్తి చేసి, ఎన్నికల ముందు శ్రీ వెంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రజలకు ఇచ్చిన హామీలను, అలాగే పాడా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి ,వైసీపీ నాయకులు తోటంశెట్టి హరి, ఖలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# పి ఎమ్ సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం పై సమీక్ష సమావేశం

**- సౌర ప్రోజెక్టుల పనులనువేగవంతం చేయాలి**

**- ప్రజల విద్యుత్ సమస్యలపై అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలి**

**- విద్యుత్ శాఖ సూపరిడెంట్ శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ**





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 16


పులివెందుల విద్యుత్ కార్యాలయంలో గురువారం పి ఎమ్ సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం క్రింద ఎస్సీ/ఎస్టీ వినియోగదారుల ఇళ్లపై ఏర్పాటు చేస్తున్న సౌర ప్రోజెక్టుల పనులు, విద్యుత్ సేవల పురోగతి, వేసవి కాలానికి సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు, ప్రజలకు అందించే సేవల నాణ్యత వంటి అంశాలపై సమగ్ర సమీక్ష సమావేశం జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారి సూపరింటెండింగ్ ఇంజనీర్ సోమ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించబడింది.ఈసమావేశంలో ఎస్ ఈ అధికారులకు క్రింది సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు.పి ఎమ్ సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం క్రింద ఎస్సీ/ఎస్టీ వినియోగదారుల ఇళ్లపై ఏర్పాటు చేస్తున్న సౌర ప్రోజెక్టుల పనులనువేగవంతంగా, నాణ్యతతో, నిర్దిష్ట గడువులోపూర్తిచేయాలి.. ప్రజల విద్యుత్ సమస్యలపై అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి, వారు ఎదుర్కొనే విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి. వేసవి కాలంలో నిరంతర మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం అవసరమైన ముందస్తు చర్యలను తప్పనిసరిగా తీసుకోవాలి. ప్రజల ఫిర్యాదులను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించి, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. విధి లైట్లు పగటిపూటవెలగకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలి. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా గ్రామాల్లో భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల్లో విద్యుత్ భద్రతపై అవగాహన పెంపొందించాలి. తదుపరి 33/11 కేవీ పులివెందులసబ్‌స్టేషన్‌ను పరిశీలించి, అవసరమై నసూ చనలు అధికారులకు తెలియజేశారు.ఈ సమీక్ష సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ప్రసన్నాంజనేయులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ప్రసాద్ రెడ్డి, డీఈఈలు, ఏఈలు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పుస్తకాల వితరణ

**- నిరుద్యోగ యువత ఉజ్వల భవిష్యత్తుకి వినూత్న నిర్ణయం**

**- ఎమ్మెల్సీ సహకారం అభినందనీయం**





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 16

నిరుద్యోగ యువత ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అండగా నిలిచేందుకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వినూత్న నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను దృష్టిలో పెట్టుకుని, అభ్యర్థులకు అవసరమైన విలువైన పుస్తకాలను తన సొంత నిధులతో పులివెందుల గ్రంథాలయానికి బహూకరించారు.గురువారం పులివెందుల గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి పాల్గొని, ఈ పుస్తకాలను కడప జిల్లా గ్రంథాలయ చైర్మన్ దాసరి భానుప్రకాష్ కి అందజేశారు.విద్యార్థుల అభ్యర్థన మేరకు మరియు రాబోయే పోటీ పరీక్షల అవసరార్థం కింది విభాగాలకు చెందిన పుస్తకాలను వితరణ చేశారు (గ్రూప్స్ పుస్తకాలు ఏపీపీఎస్సీ నిర్వహించే గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల మెటీరియల్.లా పుస్తకాలు న్యాయశాస్త్ర విద్యార్థులకు మరియు పోటీ పరీక్షలకు ఉపయోగపడే గ్రంథాలు.జనరల్ నాలెడ్జ్ సమకాలీన అంశాలు మరియు ప్రాథమిక విజ్ఞాన పుస్తకాలు అందజేశారు.ఈ సందర్భంగా భూమిరెడ్డి ఉమాదేవి మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఆర్థిక ఇబ్బందుల వల్ల ఖరీదైన పుస్తకాలు కొనుగోలు చేయలేక ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్సీ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఈ పుస్త కాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత ఉద్యోగాలు సాధించి పులివెందుల పేరు నిల బెట్టాలని ఆమె కోరారు.కడప జిల్లా గ్రంథాలయ చైర్మన్ దాసరి భానుప్రకాష్ మాట్లాడుతూ.. విద్యాభి వృద్ధికి ఎమ్మెల్సీ అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పలువురు నాయకులు మరియు పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదల నివారణ పై అవగాహన.

వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 16 అగ్నిమాపక వారోత్సవాల సంధర్భముగా మూడవ రోజు వేంపల్లి అగ్నిమాపక కేంద్రాధికారి బి . శివరామిరెడ్డి అద్వర్యంలో సిబ్బందితో బయలు దేరి రాజీవ్ నగర్ కాలనీ, వేంపల్లి టౌన్ నందు ప్రజలకు గ్యాస్ మరియు ఎలక్రికల్ అగ్నిమాపక నిరోధక చర్యల గురించి వివరముగా తెలియజేసి,కరపత్రాలను పంచి సిబ్బందితో విన్యాసాలు ప్రదర్శిస్తూ అవగాహన కల్పించడమైనది. మరియు లాహిత్య క్రాకర్స్ గోడౌన్ దగ్గర కూడా యజమానికి మరియు సిబ్బందికి అగ్ని ప్రమాదాల మీద అవగాహనా కార్య క్రమము కల్పించడమైనది.ఈ కార్యక్రమం లో ఫైర్ ఆఫీసర్ మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.







అగ్ని ప్రమాదము జరిగిన వెంటనే 101 కి సమాచారం తెలియజేయండి.మరియు వేంపల్లి ఫైర్ స్టేషన్ నెంబర్ : 9441768101 మరియు వేంపల్లి ఫైర్ ఆఫీసర్ నెంబర్ : 8977728628 ను సంప్రదించవలేనని తెలియచేయడం జరిగింది.

# కరువును జయించేందుకు ప్రకృతి సైన్యం సిద్ధం

## - జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 16

ఈ ఏడాది రానున్న కరువు వల్ల రైతులు పంటలను నష్ట పోకుండా వారికీ ఏ పి సి ఎన్ ఎఫ్ ప్రకృతి సిబ్బంది అండగా నిలిచేందుకు అవసరమైన కార్యక్రమం చేపట్టామని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం పులివెందుల ఏ పి కార్ల్ నందు 3 రోజులు శిక్షణలో భాగంగా డి పి ఎమ్ పాల్గొని మాట్లాడుతూ ఇందుకోసం ప్రకృతి వ్యవసాయం ద్వారా శిక్షణ పొందుతున్న ఐ సి ఆర్ పి ల శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నామన్నారు. ఇందులో ఎలీనినో వల్ల వచ్చే ప్రకృతి మార్పులకు అనుగుణంగా రైతులతో పంటలు సాగుచేయించి వారికీ సాగులో సలహాలు, సూచనాలు ఇస్తూ అండగా నిలవాలన్నారు. ముఖ్యం గా కరువు ను ఎదుర్కొందుకు ఆఫ్ మున్, డ్రాఫ్ట్ ప్రూఫ్ మోడల్, పీఎండ్స్, మోడల్ వేయించాలన్నారు అలాగే జీవామృతం, ఘనజీవామృతం, కాషాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.వ్యవసాయ విభాగం లో ఐసీఆర్పీ లకు పులివెందుల పట్టణంలోని వ్యవసాయ కళాశాల నందు పులివెందుల లోనిఏ పి కార్ల్ లో 3 రోజుల శిక్షణ తరగతులు జరుగుతుంది. ఈ శిక్షణ లో అన్ని విషయాలు తెలుసుకొని గ్రామాలలో చెప్పాలి అని చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం లో మంచి ఆరోగ్యం, ఆదాయం, దిగుబడి, ఉంటుంది. కొత్తగా సెలెక్ట్ అయిన కార్య కర్తలు బాగా నేర్చుకొని, సొంతంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ, ఇతర రైతులతో మోడల్స్ చేయించాలని తెలియజేసారు.



ఈ కార్యక్రమం లో అడిషనల్ డిపిఎం వసంతకుమారి, ఎన్ ఎఫ్ ఏ నరసింహారెడ్డి, మేరీ, చంద్రమౌలేశ్వర్ రెడ్డి ట్రైనర్స్ , భాస్కర్ రెడ్డి, ప్రతాప్,సునీల్, వీరనారాయణ, గంగిరెడ్డి,చంద్రమ్మ, నూర్జహాత్ , మాధవి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేశ సాయి ఆలయ 14వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 16 స్థానిక శ్రీ చైతన్య హై స్కూల్ ఆవరణంలో ఉన్న శ్రీ గణేశ సాయి ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలు ఏప్రిల్ 15 బుధవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి కుటుంబ సమేతంగా ఆలయంలో సామూహిక సత్యసాయి వ్రతాన్ని ఆచరించారు. పాఠశాల ఉపాధ్యాయినీలు, భక్తులు ఈ వ్రతం లో పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలు, వేదపారాయణం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించాయి. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు, కోలాటం, భక్తి గీతాలు, సాయి లీలా విన్యాసాలతో అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల భక్తి నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం శ్రీ గణేశ సాయి స్వామి విగ్రహాన్ని పాఠశాల ప్రాంగణంలో ఊరేగింపుగా తీసుకెళ్ళి, పుష్పాలతో అలంకరించిన పల్లకిలో భక్తి శోభను చాటారు. భక్తులు ఓం శ్రీ సాయినాథాయ నమః నినాదాలతో ప్రాంగణాన్ని మార్మోగించారు. ఆహ్వానితులందరికీ ప్రత్యేక పూజా ప్రసాదం పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు సమష్టిగా ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా




బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, 14 ఏళ్లుగా మా పాఠశాలలో భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న గణేశ సాయి సేవా యాత్ర మరింత విశ్వాసంతో ముందుకు సాగుతుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.

# వేంపల్లెలో పడకేసిన పారిశుధ్యం.

## - మాటల్లో స్వచ్ఛాంధ్ర - ఆచరణలో మురికాంధ్ర.

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 16

రాష్ట్రంలోనే అతిపెద్ద మేజర్ పంచాయతీ అయిన వేంపల్లెలో కూటమి పాలన లో పారిశుధ్యం పడకేసిందని, స్వచ్చాంధ్ర మాటల్లో తప్ప ఆచరణలో కనిపించడం లేదని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రె డ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. గురువారం వేంపల్లి మేజర్ పంచాయతీలో కాంగ్రెస్ నాయకులు పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ వేంపల్లి గ్రామపంచాయతీ రాష్ట్రంలోనే అతిపెద్ద మేజర్ గ్రామపంచాయతీ అని,దాదాపు 50 వేల జనాభా ఉంటుందని అన్నారు. 53 మంది పారిశుద్ధ్య సిబ్బంది,30 మంది గ్రీన్ అంబాసిడర్స్ ఉన్నారన్నారు. గత ఐదు నెలలుగా ప్రభుత్వం వీరికి జీతాలు ఇవ్వడం లేదు. 22 నెలలుగా ప్రావిడెంట్ ఫండ్ చెల్లించడం లేదు. అందువలన పారిశుద్ధ్య సిబ్బంది తమ విధులు నిర్వహించడం లేదు. మురుగునీటి కాలువలు చెత్తా చెదారంతో, ప్లాస్టిక్ వస్తువులతో పూర్తిగా పూడిపోయాయి. మురికి నీరు రోడ్లమీద ప్రవహిస్తోంది. రోడ్లమీద ముక్కు మూసుకుని నడవాల్సి వస్తోంది. పందులు, కుక్కలు, ఆవులు, దోమలు, ఈగలు మనుషులు సహజీవనం చేయవలసి వస్తోంది . డెంగు, మలేరియా, టైఫాయిడ్ అతిసార తదితర వ్యాధులు విజృంభిస్తున్నాయి. ప్రతి నెల మూడవ శనివారం మొక్కుబడిగా,తంతుగా సాగుతున్న స్వచ్ఛంద కార్యక్రమం కూడా వేంపల్లి మేజర్ పంచాయతీలో జరగడం లేదు. సంబంధిత అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినా ప్రయోజనం లేకుండా పోయింది. సమస్య పరిష్కారం కోసం మరొకసారి అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకుపోవాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో పారిశుద్ధ్య కార్యక్రమం



చేపట్టడం జరిగిందని తులసి రెడ్డి అన్నారు. వెంటనే ప్రభుత్వం పారిశుద్ధ్య సిబ్బందికి చెల్లించాల్సిన జీతాలు చెల్లించాలని,ప్రావిడెంట్ ఫండ్ ఖాతా కింద నిధులు జమ చేయాలని, పారిశుద్ధ్య సిబ్బంది చేత, గ్రీన్ అంబాసిడర్ల చేత వాళ్ళ బాధ్యతలు సక్రమంగా నిర్వహించెటట్లు చేయాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,బండారు వెంకటేశు, బద్రి, రాఘవయ్య,ఐచర్ రమణ, నామా వినయ్,వేమా రాజ, గంగాధర్, బాబావల్లి పాల్గొన్నారు.

# మక్కా మసీదు ఆదాయంలో అవకతవకలు లేవు

## - ముస్లిం మైనార్టీల అమోదంతోనే ఉర్దూ కళాశాలకు స్థలం కేటాయింపు.

## - నిజాలు తెలుసుకొని ఆరోపణలు చేయాలి

వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 16

వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న మక్కా మర్కస్ మసీదుకు చెందిన ఆదాయంలో మసీదు కమిటీ సభ్యులు ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని మక్కా మసీదు కమీటి ప్రెసిడెంట్ ఆసీఫ్, సెక్రటరి మహమ్మద్ గౌస్, జాయింట్ సెక్రటరీ రఫీలు పేర్కొన్నారు. గురువారం తహశీల్దారు మోహన్ కృష్ణను మసీదుకు చెందిన కమీటి సభ్యులు కలిసి మసీదుకు చెందిన స్థలం తాత్కాలిక మేనేజర్ పేరు మీద ఉందని కాబట్టి మసీదు పేరు మీదనే ఉండే విధంగా అడగల్ లో పెట్టాలని తహశీల్దారును కోరారు. మసీదు స్థలం కాని, భూములు గాని తాత్కాలిక మేనేజర్ పేరు మీదనే ఉంటుందని తహశీల్దారు కమిటీ సభ్యులకు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మసీదు పేరు పైనే ఉండే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ మసీదు రూంలకు చెందిన బాడుగల డబ్బులతో కొత్త మసీదు నిర్మాణానికి గత కమిటి ప్రారంభించడం జరిగిందని చెప్పారు. అయితే కొత్త మసీదు నిర్మాణం పనులు మధ్యలో నిలిచి పోయాయని తెలిపారు . దీంతో 2017 ఎడాదిలో గ్రామ పెద్దలు కొత్త కమీటిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొత్త కమిటి ఏర్పాటు చేసిన తర్వాత మధ్యలో ఆగి పోయిన మసిదు నిర్మాణ పనులను కొత్త కమీటి ప్రారభించడం జరిగిందని చెప్పారు. రేకుల షేడ్ లో ప్రార్థనలు చేసుకొనేందుకు ఇబ్బందికరంగా ఉండడంతో మసీదు పని వేగవంతంగా పూర్తి చేసేందుకు కమీటి సభ్యులు అందరూ కలిసి చేతి బదులు తీసుకొని 2018లో పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. 6 నెలల తర్వాత రూం లను నుండి వస్తున్న బాడుగలకు చెందిన డబ్బులను చేతి బదులు తీసుకున్న వారికి చెల్లించడం జరిగిందని చెప్పారు. మళ్లీ డబ్బులు జమ అయిన తర్వాత ఇమామ్ కోసం 2020 లో ఇంటిని రూ 26 లక్షలతో కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. రోడ్డు వెడల్పులో భాగంగా 2023 మార్చి నెలలో మసీదుకు చెందిన రూంలు నెల మట్టం జరిగిందని చెప్పారు. నెల మట్టంకు ముందు రూం ల నుండి వచ్చిన బాడుగలు, ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులతో మసీదుకు చెందిన కొత్త రూంలు నిర్మాణం ప్రారంభం చేయడం జరిగిందని తెలిపారు. రెండు సంవత్సరాల పాటు బాడుగలు లేక పోవడంతో ఆదాయం లేవన్నారు. మసిదుకు ఖర్చు తప్పా ఆదాయం లేదన్నారు. ఉన్న డబ్బులతోనే మసీదులకు డబ్బులు, మదరాసా ఖర్చు, మసీదు ఖర్చు, ఉద్యోగుల జీతా బత్యాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. కొత్త గా రూంలు నిర్మాణం చేపట్టేందుకు యూనిట్ కు రూ 1లక్ష 5 వేలతో పెద్ద మనుషుల సమక్షంలో కాంట్రాక్టర్ తో ఒప్పందం చేసుకోవడం జరిగిందని చెప్పారు. పనులు పూర్తి అయిన తర్వాత రూం లు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ కు దాదాపు రూ 5 కోట్లు 50 లక్షలు ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రభుత్వం నుండి, మసీదు రూం లకు వచ్చిన బాడుగ డబ్బులు



పోను దాదాపు రూ 1 కోటి 20 లక్షలు కాంట్రాక్టర్ కు బాకీ పడినట్లు చెప్పారు. కాంట్రాక్టర్ కు డబ్బులు చెల్లించేందుకు కోసం పై రూంలకు వచ్చిన అడ్మిషన్లు, చేతి బదులు నుండి తీసుకున్న రూ 70 లక్షలు డబ్బులను కాంట్రాక్టర్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. కొత్త రూంలు ప్రారభం అయినప్పటికీ నుంచి వస్తున్న బాడుగలను చేతి బదులు తీసుకున్న వారికి చెల్లించడంతో పాటు కాంట్రాక్టర్ కు కొద్ది మేరకు చెల్లించడం జరిగిందని చెప్పారు. రెండు సంవత్సరాలకు గాను వేంపల్లి గ్రామ పంచాయతీకి కూడ పన్నుల కోసం దాదాపు రూ 24 లక్షలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. అయితే కొత్త రూంలు ప్రారభింభం అయ్యినప్పుడు నుంచి కొందరు మసీదు కమీటి పై ఆరోపణలు చేయడం ద్వారా బాడుగలు దాదాపు రూ 60 లక్షలు నిలబడి పోయాయని చెప్పారు. అరోపణలు వలన బాడుగలు నిలపడి పోయాయని చెప్పారు. కాబట్టి బాడుగలు వసూలు చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. వారి మెప్పు కోసం కొందరు చేస్తున్న అరోపణలతో మసీదు వ్యవస్థకే చెడ్డ పేరు తీసుకొని రావడం సబబు కాదన్నారు. ఒక ఎకరా స్థలం ఉర్దూ కళాశాలకు పోగా మిగిలిన 1.82 సెంట్లు తాత్కాలిక కమీటీ చైర్మన్ పేరు మీద అప్పటి తహసిల్దార్ రిజిస్టర్ చేపించారని చెప్పారు. తన స్థానంలో ఎవరున్నా వారి పేరు మీదికే అది వెళుతుందన్న చెప్పారు. తన పేరు మీద ఉన్న మసీదు భూమిని మక్కా మసీదు పేరు మీద ఉండటానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దారును కోరమని చెప్పారు .ఇప్పటి కమిటీ లో ఉన్న ఏ ఒక్కరికి దేవుడు సొమ్ము తినే దీన స్థితిలో లేరన్న కమిటీ పెద్దలు అన్నారు. దురుద్దేశంతో కొంతమంది కావాలని అవాస్తవాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నారని చెప్పారు. ఎవరికైనా అనుమానాలు ఉంటే మసీదు కమిటీ వద్దకు వచ్చి అడిగితే అన్ని రికార్డులను, ఖర్చులను చూపించడం జరుగుతుందని చెప్పారు. తాహసిల్దారును కలిసిన వారిలో ఎంహెచ్ పిఎస్ పులివెందుల అధ్యక్షుడు మహబూబ్ బాషా, హుసేన్, బిఎస్ షేక్షావల్లి, ఖాదర్ భాష, అబుబకర్ తో పాటు పలువురు ఉన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ‘ నారాయణ ‘ విజయ డంకా

## - మండల ఫస్ట్ సాధించిన కొట్టెరెడ్డి శ్వేత.




వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 16

బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో వేంపల్లి నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు ఘన విజయాలు సాధించినట్లు నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టె నారాయణ రెడ్డి తెలిపారు. సెకండ్ ఇయర్ కు చెందిన కొట్టె రెడ్డి శ్వేత 977 మార్కులు సాధించి మండల ప్రధమ స్థానం మరియు ఫస్ట్ ఇయర్ యం.పి.సి కి చెందిన డి. ప్రభావతి 441మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానం పొందారు. అలాగే కళాశాల ఉత్తీర్ణత మొదటి సంవత్సరం 93శాతం, ద్వితీయ సంవత్సరం 90 శాతం ఫలితాలు సాధించారు.ఈ ఫలితాల పట్ల నారాయణ విద్యా సంస్థల అధినేత కొట్టె నారాయణ రెడ్డి మరియు ప్రిన్సిపల్ విజయ్ కుమార్ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొట్టె నారాయణ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో పాటు నిరంతర శ్రమ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయి ఫలితాలు సాధించేందుకు నారాయణ జూనియర్ కళాశాల యాజమాన్యం కట్టుబడి ఉందని తెలిపారు.




# వేంపల్లెలో గాడి తప్పిన పంచాయతీ పాలన


## మాజీ మైనారిటీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 16

వేంపల్లెలో గ్రామ పంచాయతీ పాలన గాడి తప్పిందని టిడిపి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా అధికారుల నిర్లక్ష్యం కారణంగా కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తున్నదని చెప్పారు. పంచాయతీలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చేసేందుకు చెక్ పవర్ లేక పోవడంతో వేసవిలో తాగునీటి, పారిశుధ్య సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు. జిల్లా అధికారులు స్పెషల్ అధికారులను నియమించిన జాడ లేని స్పెషల్ అధికారులపాలనగా వేంపల్లె పంచాయతీ కొనసాగుతున్నదని చెప్పారు. డబ్బులు డ్రా చేసే అధికారి లేక పోవడంతో ప్రజలకు తాగునీరు, పారిశుధ్య సమస్యలు తలెత్తున్నట్లు చెప్పారు. మంచి అధికారిని నియమించి గాడి తప్పిన పాలనకు స్వప్తి పలికేందుకు జిల్లా కలెక్టర్ వెంటనే జ్యోకం చేసుకోవాలని షబ్బీర్ కోరారు. రెండు సంవత్సరాల నుండి పంచాయతీకి సరైన అధికారి నియమించిక పోవడం చాలా దారుణం అన్నారు. అధికారికి చెక్ పవర్ ఇవ్వక పోవడం వలన అభివృద్ధికి ఆటకం కలుగుతున్నదని తెలిపారు. అలాగే వేంపల్లె గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు కూడ ఇవ్వలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఒక సారి జిల్లా కలెక్టర్ వేంపల్లె గ్రామ పంచాయతీపై ఆలోచించాలని కోరారు. సరైన అధికారికి చెక్ పవర్ ఇవ్వక పోవడం వలన సమస్యలు తలెత్తుతున్నట్లు చెప్పారు.పారిశుధ్యం సిబ్బందికి గత 6నెలల నుండి జీతాలు ఇవ్వలేని పరిస్థితి వేంపల్లె పంచాయతీ ఉందంటే అది జిల్లా అధికారుల నిర్లక్ష్యమే అన్నారు.ఎక్కడ చూసిన అస్తవ్యస్తంగా పారిశుధ్య ఉందని చెప్పారు. పైపు లైను, మోటర్ లు కాలి పోతే నెలలు తరబడి మరమ్మతులకు నోచుకోక పోవడం చాలా దారుణం అన్నారు. పంచాయతీలో డబ్బులు పుష్కలంగా ఉన్నప్పటికి ఖర్చు చేసుకొనేందుకు వీలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎడాది పాటు చెక్ పవర్ ఉన్న పులివెందుల డిఎల్ డిఓ గా రమాదేవి ఉన్నప్పుటికి ఒక సారి కూడ పంచాయతీ వైపు కన్నెత్తి చూడకుండా పోవడంతో పాటు అభివృద్ధి పనులకు నిధులు ఖర్చు చేయలేదని ఆయన ఆరోపించారు. అలాగే డిడిఓ విజయలక్ష్మిని కూడ నియమించిన కూడ ఆమె కూడ పట్టించుకోలేదని అన్నారు. తాగునీటి వసతి కోసం బోర్లు అప్పుచేసి వేసిన వాటికి నిధులు ఇవ్వలేదని ఆరోపించారు. మరమ్మతులు కోసం చిన్న చిన్న పనులు చేసిన కూడ పనులు చేసిన కాంట్రాక్టర్లుకు బిల్లులు ఇవ్వలేదని చెప్పారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి చేసేందుకు నిధులు ఖర్చు చేసేందుకు చెక్ పవర్ ఇవ్వాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి టిఎన్ఎస్ఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు యాసిన్, మండల కార్యదర్శి తక్కల షరీఫ్, మహబూబ్ షరీఫ్ పాల్గొన్నారు.

# ప్రజా సంకల్ప వేదిక జాతీయ కేంద్రం కార్యాలయం.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 16

స్టేట్ ప్రెసిడెంట్ ముదిరే రంగసాయిరెడ్డి ఎంబీఏ ఎల్ఎల్ఎం ( అడ్వకేట్) ఆదేశాలు మేరకు వైయస్సార్ కడప జిల్లా మహిళా సాధికార విభాగం ప్రెసిడెంట్ కడప అసెంబ్లీ ఇన్చార్జ్ వీరనాల గృహలక్ష్మి మరియు వైయస్సార్ కడప జిల్లా రాజకీయ విభాగం వైస్ ప్రెసిడెంట్ కే. గంగయ్య ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార విభాగం వైయస్సార్ కడప జిల్లా ప్రెసిడెంట్ సయ్యద్ మహమ్మద్ ని మరియు ప్రజా సమస్యల పరిష్కార విభాగం వైయస్సార్ కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్.అహ్మద్ అలీ ని నియమించినట్లు ప్రకటన విడుదల చేశారని తెలిపారు .అనంతరం జిల్లా ప్రెసిడెంట్ సయ్యద్ మహమ్మద్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్.అహ్మద్ అలీ నీ నియమించేందుకు సహకరించిన స్టేట్ ప్రెసిడెంట్ ముదిరే రంగసాయి రెడ్డి ఎంబీఏ , ఎల్ ఎల్ ఎం అడ్వకేట్ మరియు సాధికార విభాగం ప్రెసిడెంట్ కడప అసెంబ్లీ ఇన్చార్జ్ వీరనాల గృహలక్ష్మి మరియు రాజకీయ విభాగం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కే గంగయ్య కు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేచారు. అలాగే ప్రజా సంకల్ప వేదిక సిద్ధాంతాలకు నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ఆయా అధికారులు దృష్టికి ప్రజాసంకల్ప వేదిక ద్వారా తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జిల్లా ప్రెసిడెంట్ సయ్యద్ మహమ్మద్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అహ్మద్ అలీ తెలియజేశారు.



# దేవస్థాన భూములను ఆక్రమణకు గురి కాకుండా రిసర్వే చేయించండి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 16

పవిత్రమైన పాపాగ్ని నది ఒడ్డున వెలసిన శ్రీ వృషభ చలేశ్వర స్వామి దేవస్థానమునకు సంబంధించి ఎద్దుల కొండ,అలి రెడ్డి పల్లి గ్రామ పరిధిలో గల సర్వే నంబర్ ఒకటి నందు గల 123.33 ఎకరముల విస్తీర్ణం గల కొండను, మరియు కొండ కింద గల సర్వే నంబర్ 3 నందు 0.22 సెంట్లు విస్తీర్ణం గల సత్రములు ను ఆక్రమణకు గురి కాకుండా ఉండుటకుసర్వే చేయించ వలసినదిగా దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు తీర్మానము మేరకు మండల తహసిల్దార్ వారిని కలిసి లేఖ ఇవ్వడం జరిగినది. అందులకు తహసిల్దార్ మోహన కృష్ణ స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలియ జేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కె. సుభాష్, దేవస్థానం ముఖ్య అర్చకులు హరి ప్రవీణ్ మరియు పాలక మండలి సభ్యులు సునీల్ కుమార్, శ జ్యోతి పాల్గొన్నారని దేవస్థానం చైర్మన్ పివి రమణ తెలియజేశారు.

# టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ నియామకంపై హర్షం.

**- యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాలని వేణుగోపాల్ రెడ్డి విజ్ఞప్తి.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 16

తెలుగు దేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంత్రి నారా లోకేష్ నియమితులైన సందర్భంగా తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి ఎమ్. వేణుగోపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన నారా లోకేష్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో యువతకు మరింత ప్రాధాన్యం కల్పిస్తూ, వారికి విస్తృత స్థాయిలో అవకాశాలు ఇవ్వాలని వేణుగోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# దీక్ష ఎందుకు చేశావు ఎందుకు విరమించావు.

**- జనసేన నాయకున్ని దుర్భాసలాడడంపై నీ ఉద్దేశం ఏమిటి.**


**- జనసేన కార్యకర్త గోసాల ఆంజనేయులు.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 16

బీసీవై పార్టీ బోడె.రామచంద్ర యాదవ్ తలపెట్టిన బీసీ దీక్ష అర్ధాంతరంగా విరమించారు. జనసేన పార్టీవేంపల్లి మండల నాయకులు గోసల ఆంజనేయులు మాట్లాడుతూ అయ్యా బోడె రామచంద్ర యాదవ్, ఎందుకు దీక్ష ప్రారంభించావ్, ఎందుకు దీక్ష విరమించావు. ఏంటి మీ అజెండా మా నాయకుడు పవన్ కళ్యాణ్ ని దుర్భాషలాడమా , తెలంగాణ లో ఉండేటువంటి అంబర్పేట శ్రీనివాస్ అనే వ్యక్తితో నోటికొచ్చి నట్లు ఒక సాదాసీదా మనిషిని దుర్భాసులాడినట్టు, మా నాయకుడిని అవహేళన చేయడం ఎంతవరకు సమంజసం సమాజాన్ని ఏం చేయాలనుకుంటున్నారు. మీ దీక్షతో సమాజానికి ఏం మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారు. దుర్భాషలాడడం మీ అజెండానా,ఒక రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నుకోబడిన పిఠాపురం ఎమ్మెల్యే మా జనసేనా ని పవన్ కళ్యాణ్ ని మాట్లాడాల్సిన మాటలేనా, తిట్టడం ఏంటి అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అయ్యా అంబర్పేట శ్రీనివాస్ నోరు అదుపులో పెట్టుకో నువ్వు ఏం మాట్లాడుతున్నావో నీకే అర్థం కావడం లేదు. ఒక నాయకుని గురించి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు అరే, తురే,ఏంటి నీ భాష పదజాలం ఏం మాట్లాడుతున్నావ్ నీకైనా అర్థమవుతుందా, తస్మాత్ జాగ్రత్త ఇంకోసారి ఇలా మాట్లాడితే మా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,నీ ఇంటినే ముట్టడిస్తారని ఘాటుగా హెచ్చరించారు. అసలు ఈ బోడే రామచంద్ర యాదవ్ బాహ్య ప్రపంచానికి తెలియడానికి కారణమే, మా నాయకుడు పవన్ కళ్యాణ్. 2019లో పుంగనూరు నుంచి ఎమ్మెల్యే సీటు ఇచ్చి బాహ్య ప్రపంచానికి తెలిసేలా చేశారు డిప్యూటీ సీఎం. పవన్ కళ్యాణ్. బీసీల కోసం దీక్ష తలపెట్టి బీసీల డిమాండ్ల కోసం నువ్వు దీక్ష చేశావు సరే బాగుంది. బీసీల కోసం అమరావతిలో 1000 ఎకరాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశావు. సరే బాగుంది నీ దీక్ష నీ ఇష్టం, మధ్యలో సినిమా వాళ్లు, మా నాయకుడు పవన్ కళ్యాణ్ మీకేం చేశారని తిట్టారు. ఇది పద్ధతేనా, సంస్కారమా అని మీ వినయ విధేయతలకే వదిలేస్తున్నాం. అదే మిమ్మల్ని ఒరే రామచంద్ర,ఒరేయ్ శ్రీనివాస్ అంటే ఎట్లా ఉంటది. చెప్పండి కానీ మేము అలా అనలేదు.మా పార్టీ క్రమశిక్షణ, విలువలు, విశ్వసనీయత, వినయ,విధేయతలతో కూడుకున్న పార్టీ అందువల్లనే అయ్యా, అన్నా అని పిలుస్తున్నాం. అయ్యా అంబర్పేట శ్రీనివాసు ఇంకో సూరి పార్టీ మీటింగ్ లో గాని దీక్షలలో గాని బహిరంగ ప్రదేశాలలో మాట్లాడేటప్పుడు నీ ఒళ్ళు, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు తస్మాత్ జాగ్రత్త అని, వేంపల్లి మండల జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు ఘాటుగా హెచ్చరించారు.

# స్టాఫ్ సెలక్షన్ కమిషన్ లో మెరిసిన పులివెందుల ఆణిముత్యం పేరుసోముల మన్విత( జీఎస్టీ ఇన్స్పెక్టర్ )



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 16

పులివెందులకు చెందిన పేరుసోమల మన్విత స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ 2026 పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలతో జీఎస్టీ ఉద్యోగానికి అర్హత సాధించారు. వివరాల్లోకి వెళితే పులివెందులలోని పెద్దకొండప్ప 2 కాలనీలో నివాసం ఉంటున్న పేరుసోముల గంగాధర్ రెడ్డి, అనసూయ దంపతులు వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయులు కాగా వీరి కుమార్తె మన్విత ఈ సంవత్సరం నిర్వహించిన ఎస్ ఎస్ సి సిజిఎల్ లో 342 మార్కులు సాధించి జిఎస్టి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగానికి అర్హత సాధించింది. ఈ విషయం తెలిసిన కాలనీవాసులు, బంధుమిత్రులు మన్వితకు అభినందనలతో కూడిన శుభాకాంక్షలు తెలియజేశారు.మన్వితతో పాటు ఆమె సోదరుడు SBi లో అసిస్టెంట్ మేనేజర్ గా,వదిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తుండగా కుటుంబంలో అందరూ ఉన్నత విద్యావంతులే కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు ఓకే డిలిమినేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం.

**- నరేంద్ర మోడీ ప్రతి విషయాన్ని బుల్డోజింగ్ ద్వారా అమలు చేయాలనుకోవడం దురదృష్టకరం.**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి**



కడప ఏప్రిల్ 16 కదిలించే వార్త

చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే లక్ష్యంతో గురువారం నుండి మూడు రోజులపాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటిస్తుంది. కానీ డీలిమిటేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుంది. ఈ దేశంలో కీలక నిర్ణయాలను సామరస్య పూర్వకంగా, సంప్రదింపులతో తీసుకునే అవకాశాలు లేవా? ప్రతి నిర్ణయాన్ని బుల్డోజింగ్ ద్వారా అమలు చేయాలని కోవడం సరైనది కాదు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలు మహిళా రిజర్వేషన్ తో ముడిపెట్టారు. లోక్సభ సభ్యుల సంఖ్యను 549 నుంచి 816 పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగి ఉన్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విజన తప్పనిసరని పేర్కొన్నారు. డీలిమిటేషన్ జరిగితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ ఆర్థిక భవిష్యత్తుకు ప్రమాదమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.లేకుంటే రాష్ట్ర రాజకీయ బలం ఆర్థిక అవకాశాలు ఘోరంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ ప్రాధాన్య విషయం కాదని రాష్ట్ర ఆస్తిత్వానికి సంబంధించిన విషయమని అన్నారు.

# మహిళలు గ్యాస్ ప్రమాదాలపై జాగ్రత్తలు వహించాలి

**- అగ్నిమాపక అధికారి పి.సునీల్ కుమార్**





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 16:

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల జయమ్మ కాలనీలో స్థానిక నివాసితులకు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఫైర్ ఆఫీసర్ పి. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళలకు గృహాలలో సంభవించే అగ్ని ప్రమాదాలు,వాటి నివారణా చర్యలపై ప్రత్యేక అవగాహన కల్పించారు.?ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ మహిళలు మరియు గృహిణులు పాటించాల్సిన పలు కీలక జాగ్రత్తలను వివరించారు.వంటగదిలో గ్యాస్ వాసన వస్తున్నట్లు అనుమానం కలిగితే వెంటనే రెగ్యులేటర్ ఆపివేయాలని అటువంటి సమయంలో ఎలక్ట్రికల్ స్విచ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆన్ చేయడం కానీ,ఆఫ్ చేయడం కానీ చేయకూడదన్నారు.గ్యాస్ స్టవ్‌లను నేలమట్టానికి వీలైనంత ఎత్తులో ఉంచి మాత్రమే ఉపయోగించాలని వంటగదిలో కిరోసిన్,డీజిల్, పెట్రోల్ వంటి మండే స్వభావం గల ద్రవాలను మరియు అదనపు గ్యాస్ సిలిండర్లను ఉంచడం ప్రమాదకరం అని అగ్గిపెట్టెలు, లైటర్లు వంటి వస్తువులను పిల్లలకు అందకుండా జాగ్రత్త పడాలని సూచించారు.?గ్రామీణ ప్రాంతాలలో కూడా అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రమాదం సంభవించినప్పుడు కంగారు పడకుండా అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది మరియు కాలనీ నివాసితులు పాల్గొన్నారు.

# జనసేనాని ని తిట్టడం పిరికిపంద చర్య.

**- అంబర్పేట శ్రీనివాస్ నోరు అదుపులో పెట్టుకో.**

**- తస్మాత్ జాగ్రత్త అని ఘాటుగా హెచ్చరించిన జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ హరీష్.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 16

బీసీవై పార్టీ బోర్డర్ రామచంద్ర యాదవ్ తలపెట్టిన బీసీ దీక్ష కార్యక్రమంలో భాగంగా అంబర్పేట శ్రీనివాస్ మా నాయకుడు పవన్ కళ్యాణ్ని తిట్టడం ఒక పిరికి పంద చర్య అని ఘాటుగా హెచ్చరించి న జనసేన పార్టీ పులివెందుల ఇంచార్జ్ డాక్టర్ హరీష్. తదనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీసీవై పార్టీ అనేది ఒక బీసీలకే సంబంధించిన పార్టీ అని అటువంటి పార్టీ ఎన్నడూ ముందుకు రాదు, రాబోదు, అన్ని కులాలను మతాలను ముందుకు తీసుకువెళ్లిపోయే సిద్ధాంతాలతో ఉన్న పార్టీని ఎప్పుడైనా ముందుకు వస్తుంది అని మాట్లాడారు. అసలు ఈ బీసీ దీక్ష ఉద్దేశం ఏంటి మా నాయకుడిని తిట్టడమే మీ అజెండాన, ఖబర్దార్ అంబర్పేట శ్రీనివాస్ గుర్తుపెట్టుకో నువ్వు మాట్లాడేటప్పుడు నీ నోటిని నీ ఒళ్ళును దగ్గర పెట్టుకొని మాట్లాడు ఏం మాట్లాడుతున్నావ్ మా నాయకుని పట్టుకొని ఒక రాష్ట్ర డిప్యూటీ సీఎం కు ఇచ్చే మర్యాద ఇదేనా, నువ్వు ఏం మాట్లాడుతున్నావో నీకైనా అర్థం అవుతుందా అంబర్పేట శ్రీనివాస్, ఒక్క విషయం గుర్తుపెట్టుకో అసలు. ఎప్పుడైనా గాని బహిరంగ ప్రదేశాలలో మాట్లాడేటప్పుడు నీ నోరు అదుపులో పెట్టుకో అంబర్పేట శ్రీనివాస్ అని మరోసారి హరీష్ ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్యామ్,దేవా, మనోజ్,మల్లికార్జున, సుధీర్ రెడ్డి, తేజ, సాయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ కు ద్రోహం చేస్తున్నది టిడిపి నే

**- వై సి పి నాయుకులు**




కడప ఏప్రిల్. 16 కదిలించే వార్త రాయలసీమ కు ద్రోహం చేస్తున్నది టిడిపి ప్రభుత్వమేనని అంటున్న వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, అంజద్ భాష ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాజీ మేయర్ పాకా సురేసు లుఈ సందర్భంగా గురువారం జిల్లా వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 19 95 నుండి 2004 వరకు పక్క రాష్ట్రాలు కర్ణాటక ,మహారాష్ట్ర ప్రాజెక్టులు కట్టుకొని ఆంధ్రప్రదేశ్ నీరు రాకుండా చేస్తుంటే ఈయన చూస్తుండి పోయాడు తప్ప ఏపీ కి ఎలాంటి మేలు చేయలేదు. 2004లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర పరిస్థితిని ఆలోచించి ఒకేసారి 50 సాగు తాగునీటి ప్రాజెక్టును జల యజ్ఞం పేరుతో ప్రారంభించారన్నారు. గాలేరు నగిరి హంద్రీనీవా వెలుగల్లు గుండ్లకమ్మ పోలవరం ఎలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ప్రాజెక్టులు ఆయన ప్రారంభించారని రాయలసీమ కు పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ ద్వారా శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి నీరు తెచ్చింది. వైఎస్ఆర్ కాదా రాయలసీమలో ఎంతో నీరు ఇప్పుడు నిలిచిందంటే జగన్మోహన్ రెడ్డి తర్వాత వచ్చి చేసిన గొప్ప పనులు కావా అన్నారు యూనివర్సిటీని ఆర్టికల్ యూనివర్సిటీని ఎవరు ద్రోహి ఎవరు మిత్రుడు అని వచ్చే ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెబుతారు అని అన్నారు ఈ కార్యక్రమంలో షఫీ ,బండి నిత్యానంద రెడ్డి, , దాసరి శివ , వినోదు తదితరులు పాల్గొన్నారు.

# కడప నగర డివిజన్ ఇన్‌చార్జ్‌ల కోసం భారీగా దరఖాస్తులు

**- కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ**

**- కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య**



కడప ఏప్రిల్ 16 కదిలించే వార్త

కడప నగరంలో డివిజన్ ఇన్‌చార్జ్ పదవుల కోసం అభ్యర్థులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి తరలివస్తున్నారని కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య తెలిపారు. పార్టీ పట్ల ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం, ఆదరణకు ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.కడప నగరంలోని డివిజన్ ఇన్‌చార్జ్ పదవుల కోసం ఆశావహులు తమ దరఖాస్తులను బండి జకరయ్య కు సమర్పించారు. ఇప్పటివరకు చాలా డివిజన్లకు ఇన్‌చార్జ్‌లు ఎంపిక కాగా, ఇంకా 12, 15, 16, 17, 18, 24, 25, 26, 35, 48, 50 కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్యం, జాతీయత, లౌకికత, సమగ్ర అభివృద్ధి. మరింత ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులను ఆఫీస్ ఇన్‌చార్జ్ బి. సుధాకర్ వద్ద సమర్పించగలరు (సెల్ నెం. 8106112679).ఈ కార్యక్రమంలో ఎ.ఐ.సి.సి. సమన్వయకర్త అబ్దుల్ సత్తార్, ఎ.పి.సి.సి. మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కమాల్ బాషా, సయ్యద్ ఖజా మొయినుద్దీన్ , ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, గంగయ్య, రఫీక్ ఖాన్ (ఎన్.ఆర్.ఐ.), ఆసిఫ్ ఖాన్, పి. నసీర్ ఖాన్, మామిళ్ల నరసింహులు, పాన్ వాలా పి. మహమ్మద్ అక్రం తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్స్ పేరుతో ప్రయివేట్ టీచర్స్ ను వేధిస్తున్న కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్, పట్టించుకోని డిఇఓ....

**- నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్స్...**

**- ఏఐబిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు జగన్ రాథోడ్...**



కడప ఏప్రిల్ 16 కదిలించే వార్త

విద్యా సంవత్సరం ప్రారంభం కాక మునుపే ప్రయివేట్ ఉపాధ్యాయులను అడ్మిషన్స్ పేరుతో వేదిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి షంశుద్దిన్ చోద్యం చూస్తున్నారని, చర్యలు తీసుకోవాలని ఏఐ బి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు జగన్ రాథోడ్ అన్నారు. గురువారం కడప కలెక్టరేట్ లో ఇంచార్జి డిఆర్వో కి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా జగన్ రాథోడ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే ఇప్పటి నుండే టీచర్స్ ను అడ్మిషన్స్ కోసం ప్రచారణాకి పంపుతున్నర న్నారు. ఈ వేసవి లో 45 డిగ్రీ వేడి వున్నా ఏమాత్రం పట్టించుకోకుండా టీచర్ల ఆరోగ్యాలను లెక్క చేయాకుండా ప్రచారనికి తిప్పుతున్నారు.అది కూడా సగం జీతం ఇస్తూ ప్రయివేట్ టీచర్లను వేదిస్తున్నారు.ప్రచారానికి రాకుంటే జీతం ఇవ్వమని, రాబోయే విద్యా సంవత్సరం లో తమ స్కూల్స్ లో పని చేయించుకోమని బెదిరిస్తునరన్నారు.ఒక్కో ప్రయివేట్ టీచర్స్ కు ఇన్ని అడ్మిషన్స్ అని టార్గెట్ పెడుతున్నారు. స్కూల్స్ వాళ్ళు చెప్పిన అడ్మిషన్స్ చేయకుంటే మానసికంగా వేదిస్తున్నారన్నారు. ఫీజుల పేరుతో తల్లిదండ్రులను దోచుకుంటున్నారన్నారు. ఇప్పటి నుండి డొనేషన్స్ పేరుతో 15 వేల నుండి 30 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారన్నారు. స్కూల్ ఫీజు, పుస్తకాలు, బస్సు ఫీజు అంటూ ఇప్పటి నుండే నిబంధనలకు విరుద్ధంగ ప్రయివేట్ టీచర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి.ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ యు నాయకులు నిజాం, శివా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జలధార కార్యక్రమం ద్వారా చెరువులకు తక్కువ ఖర్చుతో శాస్త్రీయంగా నీటి సరఫరా


**- వర్షపు నీరు చెరువులకు వెళ్ళే కాలువల పునరుద్ధరణ జిల్లా కలెక్టర్**



తిరుపతి రూరల్ కదిలించే వార్త 16 ఏప్రిల్

తిరుపతిలో చంద్రగిరి నియోజకవర్గం జలంధార కార్యక్రమం ద్వారా చెరువులకు తక్కువ ఖర్చుతో శాస్త్రీయంగా నీటి సరఫరా అయ్యేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం ఎర్రావారిపాలెం మండలం లో జలధార కార్యక్రమ పనులను సంబంధిత అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీటి భద్రత, భూగర్భ జలాల పునరుత్పాదకత, సుస్థిర నీటి నిర్వహణ లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలధార కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, ఇందులో భాగంగా నీటి సంఘాల వారితో కూడా టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారన్నారు. జలధార . చెరువులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, ఇంజనీరింగ్ ఈ ఈ వెంకటేశ్వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## జనగణనతో పథకాల తొలగింపు ఉండదు: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి కదిలించే వార్త 16 ఏప్రిల్ తిరుపతికార్పొరేషన్ ఎమ్మెల్యే కార్యాలయంలో పరిధిలో జనగణను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం సాయంత్రం ప్రారంభించారు. తన కార్యాలయంలో అదనపు కమిషనర్ శారదా దేవి, ఆర్ ఓ సేతుమాధవ్ లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేత స్వీయ గణను చేయించారు. ఈ నెల చివరి వరకు స్వీయ గణన జరుగుతుందని, స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. అలాగే మొదటి దశ జనగణన 2027 ఫిబ్రవరి వరకు జరుగుతుందని . జనగణన లో ఇచ్చే సమాచారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించారని ఆయన స్పష్టం చేశారు.

## స్వీయగణనతో స్పష్టమైన సమాచారం నమోదు చేయవచ్చు.

**- కమిషనర్ ఎన్. మౌర్య**



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 16 ఏప్రిల్

తిరుపతి కార్పొరేషన్ కార్యాలయంలో జనన గణన 2027 లో స్వీయగణన (Self Enumeration) చేసుకోవడం వలన స్పష్టమైన సమాచారాన్ని మీరే స్వయంగా ఆన్లైన్ నమోదు చేసుకోవచ్చునని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు తెలిపారు. గురువారం స్వీయగణన విధానం పై కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు. జనన గణన 2027 ను ప్రభుత్వం పక్కాగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు స్వీయ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మే 1వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జనన గణన ను ఎన్యుమరేటర్లు నిర్వహిస్తారని తెలిపారు. ౦వ.ఏవఅంబం.స్త్రశీజ.ఱఅ ద్వారా స్వీయ గణనను సులభంగా చేయవచ్చునని తెలిపారు. మీరే స్వయంగా సమాచారాన్ని ఆన్లైన్లో స్పష్టంగా నమోదు చేసేందుకు వీలుంటుందని తెలిపారు. మీ సమాచారాన్ని ఐదు స్టెప్పులో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మీ సమాచారం అంతా నమోదు చేసిన తరువాత వచ్చే ఒక యూనిక్ కోడ్ స్క్రీన్ షాట్ తీసుకోవాలని తెలిపారు. జననగణన చేసేందుకు నగరపాలక సంస్థ పరిధిలో 570మంది ఎన్యుమరేటర్లు, 75 మంది సూపర్ వైజర్లను . కమిషనర్ తో పాటు అదనపు కమిషనర్ శారదా దేవి, ఉన్నారు.

# పులివెందుల మున్సిపల్ రెగ్యులర్ కమిషనర్‌గా ముని కుమార్ నియామకం

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 16:

పులివెందుల మున్సిపాలిటీకి ఇంచార్జ్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సి.ముని కుమార్ ను అదే స్థానంలో రెగ్యులర్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర పుర పాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ఈ మేరకు అధికారిక జీవోను విడుదల చేసింది.ఇంచార్జి హోదాలో సమర్థవంతంగా పనిచేస్తున్న ముని కుమార్ సేవలను గుర్తించిన ప్రభుత్వం, ఆయనను పూర్తిస్థాయి కమిషనర్‌గా కొనసాగించాలని నిర్ణయిం చింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రభుత్వం పేర్కొంది. గత కొంతకాలంగా పులివెందుల మున్సిపల్ వ్యవ హారాలను ఇంచార్జ్ ముని కుమార్ పర్యవేక్షిస్తున్నారు. పట్టణ అభివృద్ధి పనులు, పాలనాపరమైన నిర్ణయాల్లో ఆయన చూపిన చొరవను దృష్టిలో ఉంచుకుని ఈ నియామకం జరిగినట్లు తెలుస్తోంది .రెగ్యులర్ కమిషనర్ నియామకంతో పులివెందుల మున్సిపాలిటీలో పాలన మరింత వేగవంతం కానుంది.స్థానిక మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది ముని కుమార్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# ఇంటి నుంచే ప్రారంభమయ్యే ధర్మం -- సమాజానికి శాశ్వత దిక్సూచి

**- సత్యం, దయ, క్షమ -- జీవన మార్గదర్శకాలు**

**- నిత్య జీవితంలో ధర్మాచరణం ప్రతి ఒక్కరి కర్తవ్యం**

**- 84 లక్షల జీవరాశులలో గోవు పవిత్రమైనది**

**- ప్రతి బిడ్డ పుట్టిన రోజును తల్లి పుట్టినరోజుగా భావించాలి**

**- తల్లిని గౌరవించడం నేర్చుకోవాలి -- అదే నిజమైన సంస్కారం**

**- ధర్మాన్ని కాపాడితే దేవుడు మన వెంట ఉంటాడు**

**- శ్రీవేంకటేశ్వరుడు కరుణామయుడు**

**- బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు**

**- నిత్య జీవితంలో సత్యం, దయ, క్షమ వంటి సద్గుణాలను ఆచరించడం ద్వారా మనిషి జీవితం సార్థకమవుతుందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు తెలిపారు.**




తిరుమల కదిలించే వార్త 16 ఏప్రిల్

తిరుపతిలోటీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో గురువారం సాయంత్రం నిర్వహించిన ధార్మికోపన్యాస కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా "నిత్య జీవితంలో ధర్మాచరణం" అనే అంశంపై ఉపన్యసించిన ఆయన, కాలానుగుణంగా ధర్మంలో మార్పులు వచ్చినా సత్యం ఎప్పటికీ నిలకడగా ఉంటుందని తెలిపారు. సత్యం, అహింస, దయ, క్షమ, సహనం వంటి గుణాలు ధర్మానికి మూలాధారాలని, ఇవే మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని చెప్పారు.ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ భగవంతుని సాన్నిధ్యం తప్పక ఉంటుందని, శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడని వివరించారు.ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో ధర్మాచరణకు పెద్దపీట వేయాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను గౌరవించడం, గురువులను స్మరించడం, పెద్దలను ఆదరించడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం మన బాధ్యత అని చెప్పారు. సనాతన ధర్మంలో తల్లికి అత్యున్నత స్థానం ఉందని, తల్లిని ప్రేమగా చూసుకోవడం, ధర్మాచరణలో ఓర్పు ముఖ్యమైన గుణమని, ఓర్పును మించిన ధర్మం లేదని చెప్పారు. ధర్మబద్ధమైన జీవన విధానం ద్వారా వ్యక్తిగత శాంతి, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సత్యం, దయ, క్షమ వంటి విలువలను ఆచరిస్తూ జీవించడమే నిజమైన భగవద్భక్తి శ్రోతలను ఆలోచనలో ముంచెత్తి, భక్తి భావాన్ని పెంపొందించాయిసమాజంలో నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.అనంతరం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు టిటిడి అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో ( వైద్యం, విద్య) డా.ఎ.శరత్, సివిఎస్వో శ్రీ కేవీ మురళీకృష్ణ ఘనంగా సత్కరించి ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి, జేఈవో (విద్య, ఆరోగ్యం) డా. ఎ. శరత్, సీవీఎస్వో శ్రీ కే.వి. మురళీకృష్ణ, సిపిఆర్ఓ డాక్టర్ టి. రవి, డిపిపి అదనపు కార్యదర్శి శ్రీమతి కళ్యాణి, డిప్యూటీ ఈవోలు శ్రీ గోవింద రాజన్, శ్రీ ఆనందరాజు, పలువురు అధికారులు, ఆధ్యాత్మిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను తమ ప్రభుత్వం జవాబుదారీతనంగా పరిష్కరిస్తోంది

**- ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**- అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ**

**- కొన్ని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ఆదేశం**





అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 16 : ప్రజా సమస్యల పరిష్కారంలో తమ ప్రభుత్వం జవాబుదారీతనంగా వ్యవహరిస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీల నుంచి ప్రజలు తరలివచ్చి ఎమ్మెల్యేకు తమ సమస్యలు చెప్పుకున్నారు. ప్రతి ఒక్కరితో ఓపిగ్గా మాట్లాడుతూ వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ఇందులో పింఛన్లు, రేషన్ కార్డులతో పాటు వివిధ రకాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయం స్థాయిలో పరిష్కారమయ్యే వాటికి అక్కడ అర్జీలు ఇవ్వాలని సూచించారు. ఎవరైనా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి అర్జీకి పరిష్కారం చూపేలా పని చేస్తున్నామన్నారు. కొన్ని సమస్యలకు పరిష్కారం కాని పక్షంలో అవి ఎందుకు కావో కూడా ప్రజలకు వివరిస్తున్నామన్నారు. కొత్త పింఛన్లు, రేషన్ కార్డులపై ఎవరూ ఆందోళన చెందవద్దని.. త్వరలోనే వాటిని మంజూరు చేస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

# మహిళలు, చిన్నారుల భద్రతపై విస్తృత అవగాహన

**- జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని మైనార్టీ కాలనీలో అవగాహన కార్యక్రమం**

**- మహిళా రక్షణ చట్టాలతో పాటు స్త్రీరక్ష పోర్టల్ విధివిధానాలపై అవగాహన**

**- జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, ఐపీఎస్**



అనంతపురం,క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 16 :

ఆదేశాల మేరకు మహిళలు, బాలబాలికల భద్రతను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈరోజు రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని మైనార్టీ కాలనీలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ డీఎస్పీ టి. శ్రీనివాసులు, మహిళా డీఎస్పీ ఎస్. మహబూబ్ బాషా, సి.ఐలు శ్రీహర్ష మరియు వెంకటేశులు పాల్గొని స్థానిక మహిళలు, యువతులు, బాలికలతో నేరుగా మాట్లాడారు. వారు మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానంపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అధికారులు స్త్రీరక్ష పోర్టల్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం, నమోదు విధానం, ఫిర్యాదులు నమోదు చేసే విధానం, ఫిర్యాదులపై తీసుకునే చర్యలు వంటి అంశాలను వివరంగా చెప్పారు. సాంకేతిక సేవల ద్వారా మహిళలు ఇంటి వద్ద నుంచే తమ సమస్యలను తెలియజేసే అవకాశం ఉందని, వేగంగా స్పందించే విధంగా పోలీస్ వ్యవస్థ పనిచేస్తోందని పేర్కొన్నారు.అలాగే మహిళలు ఎదుర్కొనే గృహ హింస, వేధింపులు, సైబర్ నేరాలు, స్టాకింగ్ వంటి సమస్యలపై చట్టపరమైన రక్షణలు ఏమిటి, వాటిని ఎలా వినియోగించు కోవాలో వివరించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100, శక్తి టీమ్స్ సేవలు, పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయోగించుకోవాలని సూచించారు. బాలబాలికల భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తూ, పాఠశాలలకు వెళ్లే సమయంలో, సామాజిక మాధ్యమాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని, అనుమానాస్పద పరిస్థితులను వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# వార్షిక ఫైరింగ్ సాధనలో పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS

**- 4 వెపన్స్ ద్వారా ఫైరింగ్ సాధన చేసిన జిల్లా ఎస్పీ**



అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 16 :జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ గారు ఈరోజు నిర్వహించిన వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారు. ఏ.కె 47, ఇన్సాస్ ఎల్ ఎం జి, గ్లాక్ ఫిస్టల్ , ఎం.పి 5 ల ద్వారా ఫైరింగ్ సాధన చేశారు. అనంతపురం మండలం ఇటుకలపల్లి సమీపంలో ఉన్న మన్నీల ఫైరింగ్ రేంజ్ లో పోలీసు అధికారులు, సిబ్బంది ఈరోజు నిర్వహించిన ఫైరింగ్ సాధనలో పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. జిల్లా ఎస్పీ తో పాటు తాడిపత్రి ఏఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి, ట్రైనీ ఐ.పి.ఎస్ అధికారి శ్రీ అశ్విన్, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా ల ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న డీఎస్పీలు, సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు మరియు సిబ్బంది ఫైరింగ్ సాధన చేశారు. ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలని... శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమని, అత్యవసర సమయాలలో ప్రజల మాన,ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని ఎస్పీ సూచించారు. అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ గురించి దిశా నిర్దేశశీ చేశారు.













# నెలవారీ నేర సమీక్షా సమావేశం :

- క్రైం అగనెస్ట్ ఉమెన్, గంజాయి నియంత్రణలపై ప్రత్యేక దృష్టి సారించండి
- మట్కా, గ్యాంబ్లింగ్ , క్రికెట్ బెట్టింగ్ ... అనధికారికంగా జూదాలు నిర్వహించే క్లబ్ లపై గట్టి చర్యలు తీసుకోండి
- స్త్రీరక్ష పోర్టల్ ద్వారా మహిళల నుండీ వచ్చిన సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వండి
- ఆపరేషన్ నైట్ సేఫ్టీ, స్టాప్ మైనర్ డ్రైవింగ్ కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలు చేయాలి
- పేలుడు పదార్థాలు ఇళ్లల్లో ఉంచుకోకుండా నిఘా పెట్టడంతో పాటు వాటి పర్యవసనాలపై ప్రజల్లో అవగాహన చేయండి

- జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS









**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 16 :**

స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో ఈరోజు జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, ్రాూజూాడ రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ రికవరీలు, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 జత్రీా.జ కేసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ చీదీఔం, చీణూా కేసులలో దర్యాప్తు, సోషల్ మీడియా కేసులు గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి జణ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ గారు కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ గారు మహిళలు, చిన్నారుల భద్రతను ప్రాధాన్యతగా తీసుకోవాలి. క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను మొగ్గ దశలోనే తుంచేయడం వల్ల నేరాలు జరుగకుండా వీలుంటుందని వెల్లడి మహిళలు, చిన్నారులపై నేరాలు తగ్గించడంపై దృష్టిపెట్టాలని... మహిళల భద్రత బలోపేతం కోసం నూతనంగా అమలు చేస్తున్న స్త్రీరక్ష పోర్టల్ మరియు శక్తి యాప్ లపై అవగాహన చేయాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ పెంచాలని...తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయని సూచనలు ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుంది రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి. ఎన్ఫోర్స్మెంట్ పెంచాలి. మైనర్ డ్రైవింగ్ , డ్రంకన్ డ్రైవింగ్ , త్రిబుల్ రైడింగ్ , హెల్మెట్/ సీట్ బెల్ట్ ధరించని వాహన చోదకులకు చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలి. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచనలు మట్కా, పేకాట, గంజాయి, ఇసుక అక్రమ రవాణా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని... ఫ్యాక్షన్ ప్రభావిత/సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేసిన ఎస్పీ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలి ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని సూచనలు నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తీ చేయడం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం, మహిళా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, తదితర విధులలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ ఈ సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి, ట్రైనీ ఐపిఎస్ అధికారి శ్రీ అశ్విన్, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవిబాబు, ఏ.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, మహబూబ్ బాషా, జిల్లాలోని సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఏఎస్సైలు, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# మామూలు మ్యాచ్ కాదు.. ట్విస్ట్?ల మీద ట్విస్టులు..

# ఆఖరికి వైడ్ బాల్?తో గెలిచి ఫైనల్?కు వెళ్లిన బంగ్లాదేశ్



రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూా% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూా% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. అయితే, సూపర్ ఓవర్ లో మాత్రం భారత్‌కు దారుణ అనుభవం ఎదురైంది. ఆఖరికి ఒకే ఒక్క వైడ్ బాల్ కారణంగా బంగ్లాదేశ్ అద్భుత విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఈ ఓటమితో టోర్నమెంట్‌లో భారత్ ప్రయాణం ముగిసింది.195 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన భారత్ %ూా% జట్టుకు ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీ (15 బంతుల్లో 38 రన్స్), ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 44 రన్స్) మెరుపు ఇన్నింగ్స్‌లతో దూసుకుపోయారు. ఆ తర్వాత కెప్టెన్ జితేష్ శర్మ కూడా 23 బంతుల్లో 33 పరుగులు చేసి పోరాడాడు.చివరి 6 బంతుల్లో భారత్‌కు గెలవడానికి 16 పరుగులు అవసరం కాగా, అశుతోష్ మూడవ బంతికి సిక్సర్, నాలుగో బంతికి ఫోర్ కొట్టి ఉత్కంఠను పెంచాడు. ఆఖరి బంతికి హర్ష్ దూబే 3 పరుగులు తీయడంలో విజయం సాధించడంతో స్కోరు 194 పరుగుల వద్ద నిలిచి మ్యాచ్ టై అయింది.మ్యాచ్ టై అవ్వడంతో విజేతను నిర్ణయించడానికి సూపర్ ఓవర్ అనివార్యమైంది. అయితే ఈ చిన్న పోరాటంలో భారత జట్టు దారుణంగా విఫలమైంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ జట్టు తరఫున కెప్టెన్ జితేష్ శర్మ, ఆశుతోష్ శర్మ కనీసం ఒక్క పరుగు కూడా చేయకుండానే తొలి రెండు బంతులకే ఔట్ అయ్యారు. దీంతో భారత ఇన్నింగ్స్ సున్నా పరుగులకే ముగిసింది. కేవలం ఒకే ఒక్క పరుగు లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ కూడా సూపర్ ఓవర్ లో తొలి బంతికే యాసిర్ అలీ వికెట్ కోల్పోయింది. అయితే, అదృష్టం బంగ్లాదేశ్ వైపు ఉండటంతో భారత బౌలర్ వేసిన రెండో బంతి వైడ్ అంపైర్ ప్రకటించారు. దీంతో వైడ్ ద్వారా వచ్చిన ఆ ఒక్క పరుగుతో బంగ్లాదేశ్ %ూా% జట్టు ఉత్కంఠభరితమైన ఈ సెమీ-ఫైనల్‌లో విజయం సాధించి నేరుగా ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినా వైభవ్ సూర్యవంశీ (38), ప్రియాన్ష్ ఆర్య (44), జితేష్ (33) బాగా ఆడినా చివరికి సూపర్ ఓవర్‌లో వైడ్ బాల్ రూపంలో వచ్చిన

అదృష్టం బంగ్లాదేశ్‌ను గెలిపించింది. మామూలు మ్యాచ్ కాదు.. ట్విస్ట్?ల మీద ట్విస్టులు.. ఆఖరికి వైడ్ బాల్?తో గెలిచి ఫైనల్?కు వెళ్లిన బంగ్లాదేశ్ రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూా% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూా% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. అయితే, సూపర్ ఓవర్ లో మాత్రం భారత్‌కు దారుణ అనుభవం ఎదురైంది. ఆఖరికి ఒకే ఒక్క వైడ్ బాల్ కారణంగా బంగ్లాదేశ్ అద్భుత విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఈ ఓటమితో టోర్నమెంట్‌లో భారత్ ప్రయాణం ముగిసింది.195 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన భారత్ %ూా% జట్టుకు ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీ (15 బంతుల్లో 38 రన్స్), ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 44 రన్స్) మెరుపు ఇన్నింగ్స్‌లతో దూసుకుపోయారు. ఆ తర్వాత కెప్టెన్ జితేష్ శర్మ కూడా 23 బంతుల్లో 33 పరుగులు చేసి పోరాడాడు.

చివరి 6 బంతుల్లో భారత్‌కు గెలవడానికి 16 పరుగులు అవసరం కాగా, అశుతోష్ మూడవ బంతికి సిక్సర్, నాలుగో బంతికి ఫోర్ కొట్టి ఉత్కంఠను పెంచాడు. ఆఖరి బంతికి హర్ష్ దూబే 3 పరుగులు తీయడంలో విజయం సాధించడంతో స్కోరు 194 పరుగుల వద్ద నిలిచి మ్యాచ్ టై అయింది.మ్యాచ్ టై అవ్వడంతో విజేతను నిర్ణయించడానికి సూపర్ ఓవర్ అనివార్యమైంది. అయితే ఈ చిన్న పోరాటంలో భారత జట్టు దారుణంగా విఫలమైంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ జట్టు తరఫున కెప్టెన్ జితేష్ శర్మ, ఆశుతోష్ శర్మ కనీసం ఒక్క పరుగు కూడా చేయకుండానే తొలి రెండు బంతులకే ఔట్ అయ్యారు. దీంతో భారత ఇన్నింగ్స్ సున్నా పరుగులకే ముగిసింది. కేవలం ఒకే ఒక్క పరుగు లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ కూడా సూపర్ ఓవర్ లో తొలి బంతికే యాసిర్ అలీ వికెట్ కోల్పోయింది. అయితే, అదృష్టం బంగ్లాదేశ్ వైపు ఉండటంతో భారత బౌలర్ వేసిన రెండో బంతి వైడ్ అంపైర్ ప్రకటించారు. దీంతో వైడ్ ద్వారా వచ్చిన ఆ ఒక్క పరుగుతో బంగ్లాదేశ్ %ూా% జట్టు ఉత్కంఠభరితమైన ఈ సెమీ-ఫైనల్‌లో విజయం సాధించి నేరుగా ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినా వైభవ్ సూర్యవంశీ (38), ప్రియాన్ష్ ఆర్య (44), జితేష్ (33) బాగా ఆడినా చివరికి సూపర్ ఓవర్‌లో వైడ్ బాల్ రూపంలో వచ్చిన అదృష్టం బంగ్లాదేశ్‌ను గెలిపించింది.

# తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్ కూడా

ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఇల్లు కట్టడం అనేది ఇప్పుడు ఒక మంచి ట్రెండ్ అవుతోంది. సాధారణ ఇటుకలతో పోలిస్తే వీటి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. సిమెంటు వాడకం తక్కువ ఈ ఇటుకలు ఒకదానికొకటి లాక్ అయ్యేలా ఉంటాయి కాబట్టి గోడలు కట్టేటప్పుడు వరుసల మధ్య సిమెంటు మిశ్రమం వాడాల్సిన అవసరం ఉండదు. కేవలం పునాది, పిల్లర్లు పైన బీమ్స్ దగ్గర మాత్రమే సిమెంటు వాడతారు.ప్లాస్టరింగ్ అవసరం లేదు ఈ ఇటుకలు చూడటానికి చాలా ఫినిషింగ్‌తో ఉంటాయి. కాబట్టి గోడలకు ప్లాస్టరింగ్ చేయకుండానే నేరుగా పెయింట్ వేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు బాగా తగ్గుతుంది. దీనికి సంబంధించి మేస్త్రి నాగేష్ లోకల్ 18తో మరికొన్ని వివరాలు షేర్ చేసుకున్నారు. ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి వాసి నాగేష్ మాట్లాడుతూ ఈ ఇటుకలు ప్రస్తుతానికి చాలా గట్టిగానే ఉన్నాయని.. వర్షం, ఎండకు అన్నిటికి తట్టుకునే స్థాయిలో వీటిని తయారు చేస్తున్నట్లుగా వివరించారు. అయితే ఈ ఇంటర్లాక్ ఇటుకుల వల్ల మామూలుగా నిర్మించుకునే ఇటుకల కంటే ఈ ఇటుకులతో



నిర్మాణ సమయం ఆదా మామూలు ఇటుకలతో పోలిస్తే ఈ ఇటుకలతో గోడలు చాలా వేగంగా కట్టవచ్చు. ఖర్చు తగ్గుతుంది. ప్లాస్టరింగ్ సిమెంటు ఖర్చులు తగ్గడం వల్ల మొత్తం నిర్మాణ వ్యయంలో 20% నుండి 30% వరకు ఆదా అయ్యే అవకాశం ఉందంటున్నారు.

10 ఏళ్లలో ఎప్పుడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఇలా? ఉద్యోగుల్లో మళ్లీ కరోనా టైమ్‌లోని టెన్షన్, నిర్మలా సీతారామన్‌కు లేఖ! బ్రతికున్నప్పుడు అప్పులు.. చనిపోయాక కోటీశ్వరుడు.. మైఖేల్ జాక్సన్ చివరి రోజులు నరకం.. ఇప్పుడు ఆయన ఆస్తిని ఎవరు అనుభవిస్తున్నారో తెలుసా? 'మిర్చి' సినిమా విలన్ గుర్తున్నాడా?.. ఆయన భార్య తెలుగులో తోపు హీరోయిన్.. పవన్ కళ్యాణ్‌తో డిజాస్టర్ సినిమా చేసింది..! బంగారంపై గోల్డ్ లోన్ తీసుకునే వారికి ఎగిరి గంతేసే భారీ శుభవార్త.. ఏటీఎంకు వెళ్లి 20 నిమిషాల్లోనే అకౌంట్‌లోకి డబ్బులు పొందండి! అంతే కాదు ఈ ఇటుకల తయారీలో వాడే పదార్థాల వల్ల ఇల్లు వేసవిలో చల్లగా ఉంటుంది. పర్యావరణ హితం వీటిని కాల్చాల్సిన అవసరం ఉండదు (ఎఆస్త్రష్ట్ర-జూతీవంంబతీవ షిశీఎజూతీవంంఱశీఅ). కాబట్టి కాలుష్యం ఉండదు. అయితే గమనించవలసిన జాగ్రత్తలు ఏమిటంటే నిపుణులైన మేస్త్రీలు ఈ ఇటుకలతో ఇల్లు కట్టడం కొంచెం భిన్నంగా ఉంటుంది. కాబట్టి దీనిపై అవగాహన ఉన్న మేస్త్రీలనే ఎంచుకోవాలి.నాణ్యత పరీక్ష ఇటుకలు కొనేటప్పుడు అవి సరిగ్గా లాక్ అవుతున్నాయా లేదా వాటి గట్టిదనాన్ని (శ్రీతీవఅస్త్రష్ట్ర) సరిచూసుకోవాలి. మీరు ఒక అంతస్తు కంటే ఎక్కువ కట్టాలనుకుంటే తప్పనిసరిగా పిల్లర్లు బీమ్స్ (ఖీతీఋఎవఎ శ్రీతీబఘ్బతీవ) వేయడం సురక్షితం అంటున్నారు అనంతపురం జిల్లాకు చెందిన తాపీ మేస్త్రి నాగేష్. ఇంటర్ లాక్ ఇటుకలతో ఇల్లు కట్టాలనుకునే వారికి ఏదైనా సందేహం, నాణ్యత ప్రమాణాల గురించి తెలుసుకోవాలని అనిపిస్తే తన ఫోన్ నంబర్ 8008790261కి కాల్ చేసి తెలుసుకోవచ్చని సూచిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్ కూడా మరింత చదవండి

# మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం...



డిజిటల్ ప్రపంచంలో మహిళలకు కొత్త అవకాశాలు ఎలా తెరుచుకుంటున్నాయో చూపించే మంచి ఉదాహరణ వుమెనియా కార్యక్రమం. ఇది మహిళలు తమ ప్రతిభను పెద్ద మార్కెట్‌లో చూపించుకునే మార్గాన్ని సులభం చేస్తోంది. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు వుమెనియా అనే ఇనిషియేటివ్ ద్వారా మహిళా ఎంట్రప్రెన్యూర్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (ఎస్‌హెచ్‌జీస్) తమ ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలుదారులకు నేరుగా అమ్మగలుగుతున్నారు. ఇది జిఈఎం ప్లాట్‌ఫామ్ ద్వారా జరుగుతుంది. ఇందులో హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్, జ్యూట్, కాయిర్, హోమ్ డెకోర్, ఆఫీస్ ఫర్నిషింగ్స్ వంటి విభాగాలు ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2.1 లక్షల మహిళ ఎంఎస్ఈలు జిఈఎంలో నమోదు అయ్యి, 13.7 లక్షల ఆర్డర్లు సాధించారు. ప్రభుత్వ ఈ మార్కెట్‌ప్లేస్ (జిఈఎం) అనేది ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్. ఇందులో సెంట్రల్, స్టేట్ మినిస్ట్రీలు, డిపార్ట్‌మెంట్లు, ఆర్గనైజేషన్స్, పబ్లిక్ సెక్టార్ యూనిట్స్, పంచాయతీలు, కోఆపరేటివ్స్ తమ అవసరాల కోసం వస్తువులు, సేవలు కొనుగోలు చేస్తాయి. 2016లో "మినిమమ్ గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్" అనే విజన్‌తో ఇది ప్రారంభమైంది. ఇది పేపర్‌లెస్, క్యాష్‌లెస్, కాంటాక్ట్‌లెస్ విధానంలో పనిచేస్తుంది. దేశమంతటా ఉన్న విక్రేతల నుంచి నేరుగా కొనుగోలు చేయడం సులభమైంది. భారతదేశంలో పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ ఒక పెద్ద మార్కెట్. జిఈఎం ద్వారా డిజిటల్ కొనుగోళ్లు పెరగడంతో పారదర్శకత పెరిగింది.

# రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్!



రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్! ఏప్రిల్ 28 నుండి ఈ రైళ్లు బంద్.. మీ టికెట్ క్యాన్సిల్ అయిందేమో చూసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రైలు ప్రయాణికులకు చేదువార్త! విజయవాడ డివిజన్ పరిధిలోని రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే భారీ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు పలు కీలక రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. మీరు ఈ తేదీల్లో ప్రయాణం ప్లాన్ చేసుకుంటున్నారా? అయితే ఏ రైళ్లు రద్దు అయ్యాయో, ఆ వివరాలేంటో ఇప్పుడే తెలుసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ -- దువ్వాడ సెక్షన్‌లో రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నాన్-ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగనుంది. ప్రయాణికుల భద్రత, రైల్వే వ్యవస్థ ఆధునీకరణలో భాగంగా ఈ పనులను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ట్రైన్స్,

# ఫ్లిప్‌కార్ట్ భారీ శుభవార్త.. కస్టమర్లకు రూ.10 లక్షల లోన్!





మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ యాప్ ఉందా? అయితే మీకు గుడ్ న్యూస్. మీరు ఏకంగా రూ. 10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలానో తెలుసుకోండి. మీరు లోన్ తీసుకోవాలని అనుకుంటున్నారా? అయితే గుడ్ న్యూస్. మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ ఉంటే చాలు.. ఏకంగా రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలా అని అనుకుంటున్నారా? అయితే ఈ వివరాలు తెలుసుకోవాల్సిందే. ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ కేవలం వస్తువుల విక్రయానికే, ఆన్‌లైన్ షాపింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా, ఇప్పుడు తన వినియోగదారులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూడా సిద్ధమైంది. పలు ఫైనాన్స్ కంపెనీలతో కలిసి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలను (ొవతీంశీఋశ్రీ ాశ్ఝఅం) అందిస్తోంది. అత్యవసర ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, యాప్ ద్వారానే ఈ రుణం పొందే వెసులుబాటు ఉండటం విశేషం. ఇక్కడ ఫ్లిప్‌కార్ట్ నేరుగా రుణాలు ఇవ్వదు. ఇది మీడియేటర్ మాత్రమే. ఫైనాన్స్ కంపెనీలు లేదా బ్యాంకులు రుణాలు ఇస్తాయి. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోని సమాచారంప ప్రకారం.. ఈ పర్సనల్ లోన్ కేవలం నిమిషాల వ్యవధిలోనే ఆమోదం పొందుతుంది. అర్హత కలిగిన వినియోగదారులకు గరిష్టంగా రూ. 10 లక్షల వరకు లోన్ ఇచ్చేలా ఎల్అండ్‌టీ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఎటువంటి ఫిజికల్ డాక్యుమెంటేషన్ లేకుండా, పూర్తి డిజిటల్ ప్రక్రియ ద్వారా ఈ రుణాన్ని పొందవచ్చు. ఇది ముఖ్యంగా జీతం పొందే ఉద్యోగులకు , ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్ సేవలను వాడుతున్న వారికి మంచి అవకాశం. ఫ్లిప్‌కార్ట్ నుంచి పర్సనల్ లోన్ ఎలా పొందాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ముందుగా ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోకి వెళ్లాలి. అక్కడ కింద అకౌంట్ అనే ఆప్షన్ ఎంచుకోవాల్షి. ఆ తర్వాత మీకు ఫైనాన్స్ ఆప్షన్స్ కనిపిస్తాయి. ఇందులో ప్రిఅప్రూవ్డ్ సూపర్ క్యాష్ బ్యాలెన్స్ అనే ఆప్షన్ ఉంటుంది. దీనిపై క్లిక్ చేయాలి. ఇప్పుడు రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చనే ఆప్షన్ మీకు కనిపిస్తుంది. ఇందులో మీరు మూడు స్టెప్‌లు పూర్తి చేయాల్సి ఉంటుంది. మొదటగా మీ వివరాలను అందించాల్సి ఉంటుంది. పేరు, పాన్ కార్డు వంటి వివరాలు ఇవ్వాలి. తర్వాత మీ లోన్ అర్హత అనేది తెలుస్తుంది. మీకు ఎలిజిబిలిటీ ఉంటే.. ఎంత వరకు లోన్ పొందొచ్చో మీకు కనిపిస్తుంది. లేదంటే లేదు. మీకు అర్హత వస్తే.. ఎంత మొత్తం లోన్ పొందాలని అనుకుంటున్నారో.. సెలెక్ట్ చేసుకోవాలి. తర్వాత ప్రొసీడ్ కొట్టాలి. ఇప్పుడు మీకు ఈఎంఐ ఆప్షన్లు కనిపిస్తాయి. మీకు నచ్చిన టెన్యూర్, ఈఎంఐ ఆప్షన్ ఎంచుకోవచ్చు. తర్వాత ఓకే చేయాలి. 5/7

**డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్**

ఇక చివరి స్టెప్. ఇక్కడ మీరు లోన్ ఈఎంఐ ఆటోమెటిక్‌గా కట్ అవ్వడానికి మీ బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు కట్ చేసుకునేందుకు ఫైనాన్స్ కంపెనీకి అనుమతి ఇవ్వాలి. డెబిట్ కార్డు అవసరం అవుతుంది. ఈ ప్రాసెస్ పూర్తి చేస్తే తర్వాత మీ అకౌంట్‌లోకి డబ్బులు జమ అవుతాయి. ఇలా మీరు సులభంగానే లోన్ పొందొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ రుణ రేట్ల విషయానికి వస్తే, ఫ్లిప్‌కార్ట్ లోన్లపై వడ్డీ సుమారు 9.99 శాతం నుండి ప్రారంభమవుతుంది. మీ క్రెడిట్ హిస్టరీ , ఆదాయాన్ని బట్టి ఈ రుణ రేటు 22 శాతం వరకు మారవచ్చు. లోన్ తిరిగి చెల్లించడానికి 7 నెలల వరకు గడువును (ౡవఅబతీవ) ఎంచుకోవచ్చు. దీనివల్ల నెలకు కట్టే ఈఎంఐ భారం కూడా తక్కువగా ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు కూడా లోన్ మొత్తంలో 2 శాతం వరకు ఉండొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, ఇంటి మరమ్మతులు లేదా విద్యా అవసరాల కోసం అత్యవసరంగా డబ్బు కావాలనుకునే వారికి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల లోన్ ఒక మంచి ఎంపిక. అయితే లోన్ తీసుకునే ముందు వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజు , ఇతర షరతులను జాగ్రత్తగా చదవాలి. సకాలంలో ఈఎంఐలు చెల్లిస్తే మీ సిబిల్ స్కోర్ పెరిగి, భవిష్యత్తులో మరింత ఎక్కువ లోన్ పొందే అవకాశం ఉంటుంది.

# అంతుచిక్కని బంగారం ధరలు... రాత్రికి రాత్రే ఎందుకీ మార్పు?



బంగారం ధరల ట్రెండ్ అస్సలు అంతుచిక్కట్లేదు. కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి. పెరిగితే భారీగా పెరుగుతున్నాయి. తగ్గితే అంతే భారీగా తగ్గుతున్నాయి. దీంతో బంగారం ధర ఎటువైపు పయనిస్తుందో పసిగట్టలేకపోతున్నారు. వచ్చేవారమే అక్షయతృ ఎవ్వర్రా మీరు ఇంత చిల్లరగా ఉన్నారు..! కార్లతో కొట్టుకున్న స్నేహితుల అచ్చం భారీ బడ్జెట్ యాక్షన్ సినిమా క్లైమాక్స్‌ను తలపించేలా జరిగిన ఓ భయంకరమైన ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. 40ఏళ్ల వనవాసం తర్వాత ఇంటికి మావోయిస్టు అగ్రనేత.. అన్న అంటూ జనం ఆత్మీయ స్వాగతం 40 సంవత్సర తర్వాత స్వగ్రామానికి చేరుకున్న మాజీ మావోయిస్టు దేవ్ జీ(తిపిరి తిరుపతి)కిఘన స్వాగతం పలికారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు. ఒకప్పుడు కలిసే ఉన్న ఈ జిల్లా ఇప్పుడు జగిత్యాల జిల్లాగా విభజించబడింది. ఈ జిల్లాలోని కోరుట్లలో భావోద్వేగ దృశ్యాలు చోటుచేసుకున్నాయి. ఎవరా వ్యక్తి నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారం.. గ్యాంగ్ రేప్ చేసి చివరికి ఆ అమ్మాయిని ఏం చేశారో తెలుసా.. వరంగల్ రాయపర్తి గిరిజన తండాలో 21 ఏళ్ల యువతి సామూహిక అత్యాచారం అనంతరం అనుమానాస్పద మృతి, కుటుంబం ఆత్మహత్య కాదని ఆరోపణలు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం భారీగా తగ్గనున్న గ్యాస్ సిలిండర్ ధర.. మోదీ ప్లాన్ అదిరింది.. ఏకంగా రూ. రూ. 317 ధమాల్.. ఎల్పీజీ, పీఎన్‌జీలపై పన్నులను తొలగించాలని కోరుతూ వాణిజ్య, పారిశ్రామిక మండలి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసింది. పన్నును తొలగిస్తే గ్యాస్ ధరలు తగ్గి, సామాన్యులకు బిగ్ రిలీఫ్ ఉంటుందని ఆ సంస్థ పేర్కొంది. యుద్ధం ఆగింది.. సీజ్ ఫైర్ ముందు అసలేం జరిగింది ? బాబోయ్.. మాకొద్దు బంగారం అంటున్న మహిళలు.. రేటు పెరిగినందుకు కాదు.. అసలు కారణం ఇదే! ఎంత బంగారం ఉన్న మహిళలకు ఇంకా బంగారం కొనాలని ఉంటుంది. బంగారం కొనిస్తామని భర్తలు అంటున్న వద్దంటున్నారు. కారణం బంగారం రేటు పెరగడం కాదంట. ఎందుకు మహిళలు బంగారం వద్దంటున్నారో తెలుసుకుందాం. మరణించిన వారికి జీతాలు! కరీంనగర్ పోలీస్ శాఖలో రూ. 1.40 కోట్ల భారీ కుంభకోణం..

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710